
ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్
మా కలం - సామాన్యుడి బలం
CELL : 9440352036
# స్వర్ణసాగరం
WWW.SWARNASAGARAM.COM
PRGI : APTEL/26/A1104
జాతీయ తెలుగు దినపత్రిక


విలేకరులు కావలెను
9440352036

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ
సంపుటి : 1, సంచిక : 158
పేజీలు : 8
బుధవారం 19 ఆగస్టు 2026
వెల : 2-00

# బీసీలకు పట్టం



- స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపు
- గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణాల్లో 33.33 శాతం
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రత్యేక కేబినెట్ సమావేశంలో నిర్ణయం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వెల్లడి
- బీసీలకు ద్రోహం చేయడంలో వైసీపీ నంబర్ వన్ అని ధ్వజం
- చంద్రబాబుకు బీసీ మంత్రులు, ఎమ్మెల్యేల కృతజ్ఞతలు

అమరావతి, స్వర్ణసాగరం

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల పెంపుపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేబినెట్ నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రత్యేకంగా నిర్వహించిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం అసెంబ్లీ సమావేశాల రెండో రోజు సభలో ప్రకటించారు. ఈ ప్రకటన సందర్భంగా సభ్యుల హర్షాతిరేకాలతో అసెంబ్లీ దద్దరిల్లింది. సామాజిక న్యాయం, బీసీ సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు సామాజిక న్యాయమే అజెండాగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయం నుంచి ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను సీఎం సభలో వివరించారు. నిబంధనలకు అనుగుణంగా, అన్ని పరిమితులకు లోబడి స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను పెంచాలని కేబినెట్‌లో నిర్ణయించినట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలిసారి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రూపొందించిన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్ల - మిగతా3లో



## విద్యార్థుల మాట ప్రభుత్వం వినడం సంతోషకరంగా ఉంది

- ఇదే సరైన మార్గం: రాహుల్ గాంధీ
- విద్యార్థులు, ఝార్ఖండ్ ప్రభుత్వం మధ్య ఏకాభిప్రాయం కుదరడంపై రాహుల్ గాంధీ హర్షం
- విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం జరిగేలా దేశవ్యాప్తంగా వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందని వెల్లడి

2



## విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణలో జాప్యం వద్దు

- విద్యార్థులపై నమోదైన కేసులను ఎత్తివేయాల్సిందేనన్న కాక్రోచ్ జనతా పార్టీ
- కోర్టు అడిగిన ఎఫ్ఐఆర్‌ల జాబితాను ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్న
- విద్యార్థులకు సంబంధించిన అసలు సమస్య ఆందోళనల్లో పాల్గొన్నందుకు నమోదైన కేసులను రద్దు చేయడమే

## భారత్‌లో 100 కోట్ల మందికి ఓటరు గుర్తింపు కార్డులు

- ట్రంప్ పోస్ట్ నేపథ్యంలో ఈసీ కీలక ప్రకటన!
- దేశంలో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డులు జారీ
- ఈసీ కీలక ప్రకటన- ఓటర్ ఐడీల ప్రాధాన్యతను వివరిస్తూ ట్రంప్ భారత్‌ను ఉదాహరణగా చూపడంతో వివరాల్ని వెల్లడించిన ఈసీ




2

## 26/11 నిందితులపై 'ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా'

- ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు ఎంతటి చర్యలకైనా సిద్ధమన్న కేంద్రం
- 26/11 ముంబయి దాడుల కేసులో పాకిస్థాన్‌కు చెందిన ఆరుగురు నిందితులపై ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా
- నిందితులు లేకున్నా విచారణ ప్రారంభం
- ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే భారత లక్ష్యమని ఎంఈఏ స్పష్టం



# అద్భుతంగా మెగా డీఎస్సీ




- ఏపీలో మెగా డీఎస్సీ నిర్వహణ పట్ల ఆశ్చర్యపోయిన ఢిల్లీ మంత్రి శిర్సా
- ఢిల్లీలో టీచర్ రిక్రూట్‌మెంట్ అంటే కేసులేనని, ఏపీ విధానం ఆదర్శనీయమని కితాబు
- ఏపీ పారిశ్రామిక విధానాలు, స్మార్ట్ గవర్నెన్స్‌పై ఆసక్తి చూపిన ఢిల్లీ బృందం
- ఢిల్లీకి సహకారం అందించేందుకు సిద్ధమని స్పష్టం చేసిన మంత్రి లోకేశ్

అమరావతి, స్వర్ణసాగరం

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, అత్యంత పారదర్శకంగా భర్తీ చేసిన తీరు అద్భుతమని ఢిల్లీ పరిశ్రమల శాఖ మంత్రి సర్దార్ మన్‌జిందర్ సింగ్ శిర్సా ప్రశంసించారు. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పాలనా దక్షతను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మంగళవారం అమరావతి సచివాలయంలోని ఆర్టీజీఎస్ కార్యాలయంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్‌లతో శిర్సా నేతృత్వంలోని ఢిల్లీ ప్రతినిధి బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా శిర్సా మాట్లాడుతూ, "ఢిల్లీలో టీచర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ - మిగతా3లో



## రెండో రోజు కూడా ప్రభుత్వం తోక ముడిచింది

- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ
- 'ప్రజల సమస్యలే తమకు ముఖ్యమని కబుర్లు చెబుతున్నారు
- రెండురోజులు పొడిగించైనా చర్చిద్దామంటే మాట్లాడటం లేదు
- డీఎస్సీలో అక్రమాల పై విచారణకు భయపడపతున్నారంటేనే అనుమానాలు బలపడుతున్నాయి
- ప్రభుత్వం ఇచ్చిన జీవోలకు ప్రాధాన్యం లేకుండా చేశారు

3

## అక్టోబర్‌లోగా స్థానిక ఎన్నికలు



- బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలే ప్రధాన అజెండాగా భేటీ
- పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలపై చర్చ

2



## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

- విశాఖలో బీజేపీ శ్రేణులకు నితిన్ నబిన్ పిలుపు
- ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయి
- కాంగ్రెస్ ప్రజాస్వామ్య సంస్థలను పదేపదే అవమానిస్తోంది
- రాహుల్ గాంధీ ఒక పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడని ఎద్దేవా

అమరావతి, స్వర్ణసాగరం

దేశంలోని ప్రతిపక్షాలు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ప్రతిపక్ష నేతలు ఉపయోగిస్తున్న అనుచిత భాషపై పార్టీ శ్రేణులు సంయమనం పాటిస్తూనే, పార్టీ గౌరవానికి భంగం కలగకుండా దీటుగా సమాధానం - మిగతా3లో

## 2027 అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్, గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు

- పంజాబ్ బాధ్యతలు సతీశ్ పూనియాకు
- గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా తరుణ్ చుగ్
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కీలక నియామకాలు

2



స్వర్ణసాగరం
PRGI : APTEL/26/A1104



# హాస్టల్లో పసికందు ఎవరిది?

- గర్భం.. ప్రసవం.. పసికందు ప్రత్యక్షం వరకు అధికారులకు తెలియదా?
- తనిఖీల పేరుతో తూతూమంత్రం.. నిజాలు గోప్యంగా ఉంచడంపై ఆరోపణలు
- బాధ్యులపై చర్యలేవీ?

జ్యోతి అక్షరం – శ్రీకాళహస్తి




శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో పసికందు ప్రత్యక్షమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. నెలలు నిండకుండానే ఓ విద్యార్థిని పసికందుకు జన్మనివ్వడం.. అనంతరం ఆ పసికందు హాస్టల్ వెనుక భాగంలోని సెప్టిక్ ట్యాంక్‌పై కనిపించడం.. చివరకు పోలీసుల జోక్యంతో శిశువును ఆసుపత్రికి తరలించడం వంటి పరిణామాలు ఇప్పుడు పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి. ముఖ్యంగా బాలిక గర్భం దాల్చిన విషయం ఇంతకాలం హాస్టల్ సిబ్బందికి తెలియలేదా? ప్రసవం జరిగే వరకు అధికారులు ఏం చేశారు? ఘటన తర్వాతైనా పూర్తి సమాచారాన్ని ఉన్నతాధికారులకు ఎందుకు చేరవేయలేదు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**ఆ పసికందుకు తల్లి ఎవరు?**

హాస్టల్‌లో ప్రత్యక్షమైన పండంటి పసికందుకు తల్లి ఎవరు? ఆ బాలిక ఎవరు? ఆమె ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది? అనే విషయాలు ఇప్పటికీ స్పష్టంగా వెలుగులోకి రాలేదు. విద్యార్థినుల హాస్టల్‌లోకి పసికందు ఎలా వచ్చింది? ఎవరు తీసుకొచ్చారు? ఎవరు అక్కడ వదిలారు? అనే ప్రశ్నలకు కూడా సమాధానాలు రావాల్సి ఉంది.స్థానికంగా మాత్రం ఈ ఘటనపై అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. పసికందుకు జన్మనిచ్చింది హాస్టల్‌లో ఉంటున్న ఓ విద్యార్థినేనని పట్టణంలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అయితే మైనర్ బాలికకు సంబంధించిన వ్యక్తిగత వివరాలను వెల్లడించకుండా, వాస్తవాలను అధికారిక విచారణ ద్వారా మాత్రమే నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

**హాస్టల్ వార్డెన్‌కు ముందే తెలుసా?**

విద్యార్థినుల హాస్టల్‌లో ఇంతటి ఘటన చోటుచేసుకోవడం.. పసికందు ప్రత్యక్షం కావడం.. ఈ పరిణామాలపై హాస్టల్ వార్డెన్‌కు ముందే సమాచారం ఉందా? అన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. పట్టణంలో జరుగుతున్న చర్చల ప్రకారం వార్డెన్‌కు కొన్ని విషయాలు ముందే తెలిసినా తెలియనట్లు వ్యవహరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలు నిజమా? కాదా? అనేది అధికారుల సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది. ముందస్తు సమాచారం ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు? సమాచారం లేకపోతే హాస్టల్ పర్యవేక్షణ వ్యవస్థ ఏ స్థాయిలో ఉందన్నది కూడా విచారణలో తేల్చాల్సిన అంశమే.

**ఎనిమిది నెలల గర్భం ఎలా గుర్తించలేదు?**

విద్యార్థినుల తెలిపిన వివరాల ప్రకారం.. బాలిక స్థానిక ప్రభుత్వ బాలికల హాస్టల్‌లో ఉంటూ ఓ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నట్లు సమాచారం. ఓ వ్యక్తితో ప్రేమ వ్యవహారం కారణంగా ఆమె గర్భం దాల్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక్కడే అసలు ప్రశ్న తలెత్తుతోంది. గర్భం ఎనిమిది నెలలకు చేరుకునే వరకు హాస్టల్ సిబ్బంది, కళాశాల అధికారులు గుర్తించలేదా? విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించే వ్యవస్థ ఉంటే ఈ విషయం ఎందుకు బయటపడలేదు? ఆరోగ్య పరీక్షలు నిర్వహించారా? నిర్వహిస్తే ఈ పరిస్థితిని ఎందుకు గుర్తించలేకపోయారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**హాస్టల్‌లోనే ప్రసవం?**

ఆదివారం రాత్రి హాస్టల్ వద్దే బాలిక పసికందుకు జన్మనిచ్చినట్లు విద్యార్థినులు చెబుతున్నారు. అనంతరం పసికందును హాస్టల్ వెనుక భాగంలోని సెప్టిక్ ట్యాంక్‌పై వదిలివేసినట్లు సమాచారం. సోమవారం తెల్లవారుజామున పసికందు ఏడుపు వినిపించడంతో స్థానికులకు విషయం తెలిసినట్లు చెబుతు న్నారు. ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. అయితే పోలీసులకు సమాచారం ఎవరు ఇచ్చారు? సమాచారం ఇవ్వడంలో ఎందుకు జాప్యం జరిగింది? హాస్టల్ సిబ్బంది ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చారా? అనే అంశాలపై కూడా స్పష్టత రావాల్సి ఉంది.

**పోలీసుల జోక్యంతోనే పసికందుకు రక్షణ**

సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు, ఐసీడీఎస్ సిబ్బంది వెంటనే స్పందించి పసికందును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం శిశువును తిరుపతి మెటర్నిటీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం పసికందు క్షేమంగానే ఉన్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు.ఈ ఘటనలో పసికందు ప్రాణాలను కాపాడింది పోలీసులేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించకపోయి ఉంటే పరిస్థితి మరింత విషమంగా మారేదని పలువురు అంటున్నారు. సకాలంలో స్పందించిన పోలీసుల తీరును స్థానికులు అభినందిస్తున్నారు.

**నిజాలు దాచారన్న ఆరోపణలు**

బాలిక గర్భం దాల్చిన విషయం, ప్రసవం జరిగిన విషయం వంటి అంశాల్లో హాస్టల్, కళాశాల స్థాయి అధికారులు పూర్తి వాస్తవాలను బయటకు రానివ్వకుండా గోప్యంగా ఉంచారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థినులు ఈ విషయాన్ని బయటకు చెప్పకుండా హెచ్చరించారన్న ప్రచారం కూడా జరుగుతోంది. ఎవరైనా సమాచారం బయటకు చెబితే చర్యలు తీసుకుంటామని, హాస్టల్ నుంచి పంపించేస్తామని బెదిరించారన్న ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది విద్యార్థినుల నుంచి రాతపూర్వకంగా సంతకాలు కూడా తీసుకున్నారన్న సమాచారం ప్రచారంలో ఉంది. ఇవన్నీ ఆరోపణలు మాత్రమే కావడంతో.. వాటి నిజానిజాలను అధికారులు విచారణలో నిర్ధారించాల్సి ఉంది.

**ప్రిన్సిపల్ పాత్రపైనా అనుమానాలు**

ఈ ఘటనకు సంబంధించిన సమాచారం కళాశాల ప్రిన్సిపల్‌కు కూడా తెలిసినప్పటికీ బయటకు రాకుండా గోప్యంగా ఉంచారని కొందరు ఆరోపిస్తున్నారు. ఈ విషయం గురించి విద్యార్థులు బయట మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారన్న ప్రచారం కూడా ఉంది. అసలు ప్రిన్సిపల్‌కు ముందే సమాచారం ఉందా? ఉంటే ఎప్పుడు తెలిసింది? తెలిసిన వెంటనే ఎవరికి సమాచారం ఇచ్చారు? బాలిక భద్రత కోసం ఏ చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

**అధికారుల విచారణలో అసలు అంశాలు వెలుగులోకి వస్తాయా?**

పసికందు ఘటనపై సూళ్లూరుపేట ఏఎస్డబ్ల్యూ లక్ష్మీరాజ్యం మంగళవారం రాత్రి హాస్టల్‌లో విచారణ చేపట్టినట్లు సమాచారం. పసికందును హాస్టల్ పరిసరాల్లో ఎవరు ఉంచారు? ఎందుకు ఉంచారు? ఆ సమయంలో వార్డెన్, వాచ్‌మెన్ ఏం చేస్తున్నారు? ఇంటర్ విద్యార్థినుల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించారా? వంటి అంశాలపై ఆమె ఆరా తీసినట్లు తెలిసింది. విచారణ నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆమె పేర్కొన్నట్లు సమాచారం.అయితే స్థానికంగా మాత్రం ఇది కేవలం పసికందును ఎవరు అక్కడ వదిలారన్న విచారణకే పరిమితం కాకూడదని పలువురు కోరుతున్నారు. బాలిక గర్భం దాల్చే వరకు పర్యవేక్షణ ఎందుకు విఫలమైంది? ప్రసవం హాస్టల్ పరిసరాల్లో జరిగే వరకు సిబ్బందికి ఎందుకు తెలియలేదు? ప్రసవం అనంతరం వెంటనే పోలీసులకు, తల్లిదండ్రులకు, ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారా? సమాచారాన్ని ఎవరైనా దాచారా? విద్యార్థినులపై ఒత్తిడి తెచ్చారా? వంటి అన్ని కోణాల్లోనూ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు.



**అధికారుల తనిఖీలు.. నామమాత్రమేనా?**

ప్రభుత్వ బాలికల వసతి గృహాల్లో విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, విద్య, క్రమశిక్షణ తదితర అంశాలను పర్యవేక్షించేందుకు అధికారులు ఉన్నప్పటికీ ఇంతటి ఘటన జరగడం పర్యవేక్షణ వ్యవస్థపై తీవ్ర సందేహాలు కలిగిస్తోంది. అధికారులు క్రమం తప్పకుండా హాస్టల్‌ను తనిఖీ చేస్తున్నారా? తనిఖీల్లో ఏ అంశాలను పరిశీలిస్తున్నారు? విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్నారా? తనిఖీ నివేదికల్లో అన్నీ సక్రమంగా ఉన్నట్లు ఎలా నమోదవుతున్నాయి? అనే ప్రశ్నలు ఇప్పుడు ప్రధానంగా మారాయి.

**వార్డెన్, వాచ్‌మెన్, ఏఎస్డబ్ల్యూఓలపై చర్యలు తీసుకోవాలి**

ఈ ఘటనలో హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్, సంబంధిత పర్యవేక్షణాధికారుల బాధ్యతపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధ్యులైన వారిని వెంటనే సస్పెండ్ చేసి, సమగ్ర విచారణ జరిపించాలని కోరుతున్నారు. ఒక విద్యార్థిని హాస్టల్‌లో ఉండి గర్భం దాల్చి.. ప్రసవించే వరకు విషయం బయటకు రాకపోవడం సాధారణ ఘటన కాదు. పసికందు సెప్టిక్ ట్యాంక్‌పై ప్రత్యక్షమైన తర్వాతే వ్యవస్థ మేల్కొంటే.. ఇంతకాలం జరిగిన పర్యవేక్షణకు అర్థమేంటి? ఇదే ఇప్పుడు శ్రీకాళహస్తి పట్టణంలో వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న. వాస్తవాలు వెలుగులోకి రావాలి.. బాధ్యులు తేలాలి.. విద్యార్థినుల భద్రతకు భరోసా కల్పించాలి.

## విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణలో జాప్యం వద్దు

విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన కేసులో విషయంలో ఢిల్లీ ప్రభుత్వం జాప్యం చేయొద్దని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని తెలిపింది. కోర్టు ఆదేశాల మేరకు కొట్టివేయాల్సిన ఎఫ్ఐఆర్‌ల జాబితాను ప్రభుత్వం వెంటనే సమర్పించాలని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ డిమాండ్ చేశారు.

కోర్టు ఎఫ్ఐఆర్‌ల వివరాలను కోరుతున్నప్పుడు ప్రభుత్వం వాటిని సమర్పించడంలో ఎందుకు వెనుకాడుతోందని దాస్ ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని మరింత ఆలస్యం చేసే ప్రయత్నాలను అంగీకరించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన అసలు సమస్య ఆందోళనల్లో పాల్గొన్నందుకు నమోదైన కేసులను రద్దు చేయడమేనని అన్నారు. ప్రభుత్వం ఇతర నేర కేసులపై చర్యలు తీసుకోవాలనుకుంటే అది వేరే అంశమని పేర్కొన్నారు. సుమారు 2,800 మంది తీవ్ర నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించినట్లు ప్రభుత్వం చెబుతోందని అన్నారు. వారిపై చర్యలు తీసుకోవడాన్ని విద్యార్థుల కేసులతో ముడిపెట్టడం సరికాదని స్పష్టం చేశారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులోనూ చట్టపరమైన సమస్యలు ఎదుర్కోకుండా చూడాలని సీజేపీ కోరుతోంది. కేసులను కేవలం క్లోజ్ చేసినట్లు చూపడం కాకుండా, విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను అధికారికంగా ఉపసంహరించుకోవాలని పార్టీ డిమాండ్ చేస్తోంది.




**దర్యాప్తు జరిపేందుకు హైపవర్డ్ కమిటీ**

మరోవైపు నిరసనకారులపై పోలీసు చర్యకు వ్యతిరేకంగా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని దాఖలపైన పిటిషన్?పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. నిరసనల సందర్భంగా వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది. నిరసనకారులపై పోలీసు చర్యకు వ్యతిరేకంగా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని దాఖలైన పిఠిష పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

**ఆరోపణలను ఖండించిన ఢిల్లీ పోలీసులు**

అయితే తమపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టులో ఢిల్లీ పోలీసులు ఖండించారు. జులై 20న సీజేపీ నిర్వహించిన మార్చ్‌లో నిరసనకారులు బారికేడ్లను బద్దలుకొట్టి, పార్లమెంటు వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయడం వల్లే హింస చెలరేగిందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సచిన్ శర్మ ఈ వివరాలు వెల్లడించారు. సుమారు 3 కిలోమీటర్ల పరిధిలో 30,000 మందికి పైగా నిరసనకారులు గుమికూడగా వారిని నియంత్రించేందుకు 5,000 మంది పోలీసులను మోహరించినట్లు డీసీపీ తెలిపారు. పరిస్థితి అదుపు తప్పడంతోనే పోలీసుల జోక్యం అనివార్యమైందని ఈ ఘర్షణల్లో ఇరువైపులా గాయాలయ్యాయని పేర్కొన్నారు. పోలీసుల చర్యలు చట్టబద్ధంగానే ఉన్నాయని ఎలాంటి అక్రమ లేదా అనవసర బలప్రయోగం జరగలేదని అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. విద్యార్థుల ఆందోళనలో భాగంగా జులై 20న సీజేపీ ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, ఇతర ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి ముందుకు వెళ్లేందుకు కొందరు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో పాటు లాఠీచార్జ్ చేశారు. పోలీసుల చర్యలకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. నిరసనకారులపై పోలీసులు దురుసుగా వ్యవహరించారని కొన్ని వర్గాలు ఆరోపించాయి. అయితే పోలీసు శాఖ తన చర్యలను సమర్థించుకుంది.

## విద్యార్థుల మాట ప్రభుత్వం వినడం సంతోషకరంగా ఉంది

ఝార్ఖండ్ ప్రభుత్వం, విద్యార్థుల మధ్య చర్చలు సఫలం కావడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ చర్చల మార్గాన్ని ఎంచుకోవడం, విద్యార్థులు సంయమనం పాటించి తమ డిమాండ్లను ఆమోదించేలా చేసుకోవడం సరైన విధానమని ప్రశంసించారు. విద్యార్థులను వెనక్కి లాగడానికి బదులుగా వారిని ముందుకు నడిపించే వ్యవస్థను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తానని రాహల్? గాంధీ హామీ ఇచ్చారు.

"ఝార్ఖండ్ విద్యార్థులు– రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. విద్యార్థులు తమ నిరాహార దీక్షను విరమించారు. ఈ వార్త వినడం సంతోషాన్ని ఇచ్చింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఝార్ఖండ్ ప్రభుత్వం చర్చల మార్గాన్ని ఎంచుకుని పరిష్కారాన్ని కనుగొన్నారు. విద్యార్థులు సంయమనం పాటించి తమ డిమాండ్లను ఆమోదించేలా చేసుకున్నారు. ఇదే సరైన మార్గం. విద్యార్థులు ప్రశ్నలు అడిగినప్పుడు వారికి సమాధానాలు లభించాలి. మేము దేశంలోని ప్రతి విద్యార్థికి అండగా ఉంటాము. ప్రతి విద్యార్థికి వారి కష్టానికి తగిన ప్రతిఫలం, న్యాయమైన పోటీలో పాల్గొనేలా ఈ వ్యవస్థను పూర్తిగా మారుస్తాం" అని రాహుల్ గాంధీ తెలిపారు.

**జేఎస్ఎస్సీ–సీజీఎల్ పరీక్ష రద్దు**

విద్యార్థుల డిమాండ్ల నేపథ్యంలో ఝార్ఖండ్ ప్రభుత్వం జేఎస్ఎస్సీ–సీజీఎల్ పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించింది. అలాగే టీడీపీఎల్ సంస్థ నిర్వహించిన పరీక్షలు, వెలువడిన ఫలితాలు, ఆ ప్రక్రియ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు సంబంధించిన చర్యలన్నింటినీ రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 2014 నుంచి రాష్ట్రంలో నిర్వహించిన వివిధ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రాంచీలోని సదర్ ఆసుపత్రిలో విద్యార్థి నేత దేవేంద్రనాథ్ మహతో నిరాహార దీక్ష విరమించారు. రాష్ట్ర మంత్రులు దీపికా పాండే సింగ్, ఇర్ఫాన్ అన్సారీ సమక్షంలో ఆయన దీక్షను ముగించారు. రాష్ట్రంలో నియామక పరీక్షల నిర్వహణ, పారదర్శకత, అవకతవకలపై విద్యార్థులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మహతో నిరాహార దీక్షకు దిగారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కీలక నిర్ణయాలు ప్రకటించడంతో ప్రభుత్వం–విద్యార్థుల మధ్య చర్చలు కొలిక్కి వచ్చాయి.

**జేపీఎస్సీ పరీక్షలపైనా విచారణ**

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అవకతవకల ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. ఈ దర్యాప్తును రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎస్ఐటీ, సీఐడీ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నాయని, విచారణలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయని సోరెన్ తెలిపారు. జేపీఎస్సీ ద్వారా నియమితులైన కొందరిని పరీక్షల్లో అక్రమాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు చేసినట్లు కూడా పేర్కొన్నారు. యువత ప్రధానంగా జేపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలపై స్పష్టత కోరుతోందని సోరెన్ తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వం తరఫున ఓ మంత్రి దర్యాప్తు జరుగుతోందని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం చెప్పిందే సరైనదిగా అనిపిస్తుందని, మరికొన్ని సందర్భాల్లో విద్యార్థుల వాదనలో నిజం కనిపిస్తుందని అన్నారు. రెండు వైపుల వాదనల్లో వాస్తవాన్ని తేల్చేందుకు సమగ్ర విచారణ అవసరమని సీఎం పేర్కొన్నారు.

**పరీక్ష రద్దుతో కొత్తగా మరో ఆందోళన**

ఒకవైపు విద్యార్థుల ఆందోళనకు పరిష్కారం లభించినప్పటికీ, మరోవైపు జేఎస్ఎస్సీ–సీజీఎల్ ద్వారా ఇప్పటికే నియమితులైన ఉద్యోగులు కొత్త సమస్యను ఎదుర్కొంటున్నారు. పరీక్ష రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఉద్యోగులు రాంచీలోని ప్రాజెక్ట్ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని, తాత్కాలిక టార్పాలిన్ కింద నిలబడి నిరసన తెలిపారు. పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, అధికారికంగా నియామక ఉత్తర్వులు పొందిన తర్వాత మొత్తం ప్రక్రియను రద్దు చేయడం తమను అన్యాయంగా శిక్షించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగ హోదాపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని, పరీక్ష రద్దు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

## 2027 అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్, గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచి వ్యూహాలను పదును పెడుతోంది. ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మంగళవారం ఆయా రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌లు, కో–ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా రాజ్యసభ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను నియమించారు. కో–ఇన్‌ఛార్జ్‌గా జాతీయ కార్యదర్శి జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్‌కు బాధ్యతలు అప్పగించారు. దేశ రాజకీయాల్లో కీలక రాష్ట్రంగా ఉన్న యూపీలో 2027 అసెంబ్లీ ఎన్నికల నేథ్యంలో సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల వ్యూహంపై తావ్డే బృందం దృష్టి పెట్టనుంది. ఇక పంజాబ్ రాష్ట్ర భాజపా ఇన్‌చార్జ్‌గా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సతీశ్ పూనియాను నియమించారు. అలాగే గుజరాత్ బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్‌కు అప్పగించారు. ఇతర రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌ల నియామకాలను త్వరలో చేపడతామని బీజేపీ తెలిపింది. అప్పటివరకు ఆయా రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభారీ వ్యవస్థ యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

**కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం**

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను సోమవారం ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని రూపొందించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా మాజీ అమేఠీ ఎంపీ స్మృతి ఇరానీ, మాజీ త్రిపుర ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, గజేంద్ర పటేల్, సతీశ్ పూనియా, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

**మార్క్ లిస్ట్ పోయినది**

వాకాడు మండలం కొండాపురం గ్రామానికి చెందిన **పనాబాక కళ్యాణ్** అనే నిరుద్యోగి, ఉద్యోగ రీత్యా నాయుడు పేట మండలం **మెనకూరు కంపెనీకి** ఇంటర్వ్యూకి పోతున్న సమయంలో, మార్గం మధ్యలో తన చదువుకు సంబంధిదిన **మార్క్ లిస్ట్** అనగా **పదవ తరగతికి** సంబంధించిన **మార్క్ లిస్ట్** ఎక్కడో చేజారి పోయింది. ఎవరికైనా దొరికిన యెడల దయచేసి క్రింది **ఫోన్** నంబరకు **ఫోన్** చేసి చేరుస్తారని కోరుకుంటున్నాము.

9505019689

# బీసీలకు పట్టం

-మొదటిపేజీ తరువాయి

పెంపును అమలు చేస్తున్నట్లు తెలిపారు. 1995, 2001, 2006, 2013 సంవత్సరాల్లో 34 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అజెండాతో పనిచేయడం వల్లే ఎర్రన్నాయుడు, కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, దేవేందర్ గౌడ్, అయ్యన్నపాత్రుడు వంటి లెజండరీ నాయకత్వం బీసీ వర్గాల నుంచి వచ్చిందని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కుదించడం ద్వారా 16,800 మంది బీసీ నేతలకు రాజకీయ అవకాశాలు దక్కకుండా చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుందని సీఎం స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ప్రత్యేక కేబినెట్ సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. 34 శాతం రిజర్వేషన్ల ప్రతిపాదనను శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించాలని సీఎం కోరారు. పట్టణ స్థానిక సంస్థల్లో మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్లకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని కూడా కేబినెట్ నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు. 'ఆయారాం.. గయారాం' విధానానికి స్వస్తి పలికి సుస్థిరమైన పాలన అందించేందుకే మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్ల ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాల విభజన జరిగినా ప్రస్తుతం 13 జిల్లా ప్రజా పరిషత్‌లు మాత్రమే ఉన్నందున పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా ప్రజా పరిషత్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 16వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.2,300 కోట్ల గ్రామీణ గ్రాంట్లు, రూ.1,562 కోట్ల పట్టణ గ్రాంట్లు రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అత్యంత అవసరమని సీఎం తెలిపారు. సరైన అభ్యర్థులను ఎంపిక చేసి భావి నాయకత్వాన్ని తయారు చేయాలని కూటమి నేతలకు సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలను గాంధీజీ స్ఫూర్తితో అభివృద్ధి చేసేందుకు కూటమి నేతలంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను, గ్రామీణ వ్యవస్థను, వ్యవసాయాన్ని, చేతివృత్తులను నిలబెట్టింది బీసీ సమాజమేనని చంద్రబాబు కొనియాడారు. రాష్ట్ర జనాభాలో 50.42 శాతం ఉన్న బీసీ సమాజం శ్రమకు, చీరను నేసి



అగ్గిపెట్టెలో పెట్టే అద్భుత నైపుణ్యానికి సాంకేతికతను జోడించి వారి శక్తిని ప్రపంచానికి అందిస్తామని తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్ది విద్యకు మెరుగైన బాటలు వేస్తామని చెప్పారు. విద్య, నైపుణ్యం, ఉపాధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, రాజకీయ ప్రాతినిధ్యం ద్వారా బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కేవలం రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల కల్పనే అభివృద్ధి కాదని, ఆర్థిక అసమానతలు లేకుండా జీవన ప్రమాణాలను పెంచుతూ చివరి వ్యక్తిని ముందుకు తీసుకురావడమే అసలైన అభివృద్ధి అని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు ఎవరికీ వ్యతిరేకం కాదని, రాజ్యాంగ పరిధిలో చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా సామాజిక న్యాయం సాధించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. బీసీలు వెనుకబడిన వారు కాదని, అవకాశం రాక వెనుకబడిన వారు మాత్రమేనని సీఎం స్పష్టం చేశారు. 1984లో ఎన్టీఆర్ స్థానిక సంస్థలు, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్‌లలో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించారని, 73, 74వ రాజ్యాంగ సవరణల స్ఫూర్తితో తన హయాంలో 'యాక్ట్ ఆఫ్ 5' కింద బీసీలకు 34 శాతం మేర రిజర్వేషన్లు పెంచామని చంద్రబాబు తెలిపారు. అదే కోటా ప్రకారం 1995, 2001, 2006, 2013 స్థానిక ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసినట్లు గుర్తుచేశారు. పార్టీ ప్రోత్సహించి స్థానిక సంస్థల్లో భాగస్వామ్యం కల్పిస్తే క్షేత్రస్థాయి నుంచి నేతలుగా ఎదిగే అవకాశం ఉంటుందని, కర్నూలు జిల్లాకు చెందిన ఎంపీటీసీ బస్తిపాటి నాగరాజును ఎంపీగా చేసి సముచిత న్యాయం చేశామని ఉదహరించారు. పంచాయతీల నుంచి కేంద్ర మంత్రివర్గం వరకు బీసీలకు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు చేపడతామని తెలిపారు. అసెంబ్లీలో రిజర్వేషన్ల ప్రకటన చేసిన వెంటనే వైసీపీ నేతలు కోర్టుల్లో కేసులు వేసేందుకు సిద్ధమవుతారని సీఎం వ్యాఖ్యానించారు. మెగా డీఎస్సీ విషయంలోనూ ఇదే తరహాలో వందలాది కేసులు వేశారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కోర్టులను ఆశ్రయించి కేసులు వేస్తే వారు చరిత్రహీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. ఇంతటి చారిత్రక సమావేశానికైనా వైసీపీ నేతలు హాజరవుతారని భావించానని, కానీ రాకపోవడం దారుణమని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున కూడా జాతీయ జెండా ఎగురవేయకుండా నిర్లక్ష్యం చేసి అవమానించిన వ్యక్తులను ఏమనాలని ప్రశ్నించారు. గత పాలకులపై కేసులు 20 ఏళ్లుగా కింది కోర్టు, హైకోర్టులో ఊగిసలాడుతూనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. 2019లో గత పాలకులు బీసీ రిజర్వేషన్ల విషయంలో 176 జీవో తీసుకొచ్చి నాటకాలు ఆడారని, సుప్రీంకోర్టుకు కూడా అప్పీల్ చేయకుండా వదిలేశారని విమర్శించారు. 559, 560 జీవోల ద్వారా రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24.15 శాతానికి తగ్గించి 16,800 మంది బీసీ నాయకత్వానికి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. బీసీలకు ద్రోహం చేయడంలో వైసీపీ నంబర్ వన్ అని ధ్వజమెత్తారు. గత పాలకులు బీసీలపై కక్షగట్టి, వారు తమ వెనుక లేరన్న భావనతో ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, కూన రవికుమార్ వంటి బీసీ నేతలపై కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు. రేపల్లెలో అమర్‌నాథ్ గౌడ్ అనే యువకుడిని పెట్రోలు పోసి తగులబెట్టారని, టీడీపీకి మద్దతిస్తున్నారన్న కారణంతో తోట చంద్రయ్య గొంతుపై కత్తిపెట్టారని, కంచర్ల జాలయ్య, నందం సుబ్బయ్య ప్రాణాలు కోల్పోయినా సిద్ధాంతాలను వదులుకోలేదని గుర్తుచేశారు. చివరికి బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమానించారని చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగం ముగిసిన అనంతరం బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయన వద్దకు వెళ్లి అసెంబ్లీ సమావేశ మందిరంలో కృతజ్ఞతలు తెలిపారు.

### దేవాలయాలు-బ్రాహ్మణ సంక్షేమం హామీలపై
# అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలి

- పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి
- గోదావరి పుష్కరాల్లో పురోహిత సమాఖ్యకు ప్రాతినిధ్యం కల్పించాలి
- ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య







విజయవాడ, స్వర్ణసాగరం

పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని, రాబోయే గోదావరి పుష్కరాల్లో పురోహిత సమాఖ్యకు తగిన ప్రాతినిధ్యం కల్పించి పుష్కరాల నిర్వహణలో సమాఖ్య ప్రతినిధుల సేవలను వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రస్తావించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి సమాఖ్య తరఫున కృతజ్ఞతలు తెలిపింది. దేవాలయాలు--బ్రాహ్మణ సంక్షేమం అంశాన్ని కూటమి ప్రభుత్వం తన మ్యానిఫెస్టోలో చేర్చిన నేపథ్యంలో రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ హామీల అమలుపై చర్చ జరగాలని సమాఖ్య వ్యవస్థాపకుడు, గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి సునీల్‌శర్మ, ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీధర్‌శర్మ, కోశాధికారి కట్టా బాలసుబ్రహ్మణ్యం, యువజన అధ్యక్షుడు శిష్టా మణికంఠ, యువజన కార్యదర్శి యామిజాల కృష్ణ, ఉపాధ్యక్షుడు కౌశిక ప్రసాద్ కోరారు. రాష్ట్రంలో చేనేత, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, రజక, నాయీ బ్రాహ్మణ, మత్స్యకార, కల్లుగీత తదితర వృత్తులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి సంక్షేమ పథకాలు, బీమా సదుపాయాలు కల్పిస్తోందని, అయితే వేదాలను కాపాడుతూ షోడశ సంస్కారాలు నిర్వహించే పౌరోహిత్యానికి ఇప్పటికీ కులవృత్తి గుర్తింపు లేదని సమాఖ్య ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల ద్వారపూడిలో జరిగిన బ్రహ్మయజ్ఞ మహాసభకు సుమారు 5 వేల మంది పురోహితులు హాజరయ్యారని, అర్ధరాత్రి గృహప్రవేశాలు, తెల్లవారుజామున ఉపనయనాలు, ఇతర శుభకార్యాల కోసం నిరంతరం సేవలు అందిస్తున్న పురోహితులకు సరైన ఆహారం, విశ్రాంతి, ప్రమాద భద్రత వంటి సదుపాయాలు లేవని పేర్కొంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత మూడేళ్లలో ప్రమాదాలకు గురై సుమారు 150 పురోహిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపింది. పౌరోహిత్యాన్ని 'బ్రాహ్మణ కులవృత్తి'గా అధికారికంగా గుర్తిస్తూ తక్షణమే జీవో జారీ చేయాలని, ప్రతి రిజిస్టర్డ్ పురోహితుడికి రూ.5 లక్షల ఆరోగ్య, ప్రమాద బీమా కల్పించాలని, కేంద్రంతో చర్చించి ఈఎస్ఐ సదుపాయాన్ని వర్తింపజేయాలని కోరింది. ప్రతి పురోహితుడికి ఉచిత గుర్తింపు కార్డు అందించేందుకు ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేయాలని, రాబోయే పుష్కరాల్లో ఆ గుర్తింపు కార్డు ఆధారంగా అవకాశాలు కల్పించాలని సూచించింది. ప్రతి ఏడాది పురోహిత పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇవ్వాలని, వేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించాలని డిమాండ్ చేసింది. అర్చకుల వేతనాల పెంపు విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ధన్యవాదాలు తెలిపింది. రూ.50 వేలకు పైగా ఆదాయం ఉన్న ఆలయాల్లో అర్చకుల వేతనాన్ని రూ.15 వేలకు, అంతకంటే తక్కువ ఆదాయం ఉన్న ఆలయాల్లో రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు పెంచడం వల్ల వేలాది అర్చక కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం లభించిందని పేర్కొంది. వైదిక, ఆగమ స్వాతంత్ర్యంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి ఆలయ ఈవోలకు మార్గదర్శకాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని సమాఖ్య తెలిపింది. ఆలయ బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల శుభపత్రికల్లో అధికారుల స్థానంలో ప్రధాన అర్చకుల పేర్లు ఉండాలని సూచించింది. హిందూ ఎండోమెంట్ బోర్డును ఏర్పాటు చేసి రాష్ట్రంలోని పీఠాధిపతులకు ప్రాతినిధ్యం కల్పించాలని, బోర్డుకు సిబ్బంది, నిధులు కేటాయించి ప్రతి నెలా ఆలయాల్లో ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరింది. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను బలోపేతం చేసి స్వయం ఉపాధి, విద్యా రుణాలను పెంచాలని డిమాండ్ చేసింది. చిన్న ఆలయాల్లో ఖాళీగా ఉన్న ట్రస్ట్ బోర్డు సభ్యుల స్థానాలను భర్తీ చేయాలని, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో ఈసారి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వేద పండితుడైన బ్రాహ్మణుడికి అవకాశం కల్పించాలని కోరింది. ప్రైవేట్ ఆలయ అర్చకులకు కనీస వేతనం అమలు చేసేందుకు చట్టం లేదా జీవో తీసుకురావాలని, ఇందుకు అవసరమైన మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. రామతీర్థం, అంతర్వేది, ఇంద్రకీలాద్రి తదితర ప్రాంతాల్లో ఆలయాలు, అర్చకులపై జరిగిన దాడులపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రతి నియోజకవర్గంలో అపరకర్మ భవనానికి స్థలం, నిధులు కేటాయించాలని, 'యువగళం'లో ప్రకటించిన వేద విద్య నిరుద్యోగ భృతి రూ.3 వేల పథకాన్ని మరింత మందికి వర్తింపజేయాలని కోరింది. టిటిడి వేద పారాయణ పథకాన్ని ప్రక్షాళన చేసి ఎక్కువ మందికి ప్రయోజనం కల్పించాలని, తిరుపతి, ఒంటిమిట్ట వంటి పవిత్ర క్షేత్రాల మూల ధార్మిక కట్టడాల పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర నిధులతో ప్రత్యేక నిధి, మాస్టర్ ప్లాన్ రూపొందించాలని విజ్ఞప్తి చేసింది. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 'దేవాలయాలు--బ్రాహ్మణ సంక్షేమం' హామీలను అక్షరాలా అమలు చేసి బ్రాహ్మణ సమాజానికి భరోసా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య కోరింది.

## అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33.1 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని నిర్ణయించింది. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన సుమారు రూ.16,500 కోట్ల నిధులు మురిగిపోకుండా అక్టోబర్‌లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఏపీ పంచాయతీరాజ్ చట్టం-1994 నిబంధనల ప్రకారం బీసీ రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. న్యాయపరమైన అంశాల్లో ఉన్న 23 మునిసిపాలిటీల విలీనాన్ని తర్వాత పరిశీలిద్దామని, ముందుగా అన్ని స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహిద్దామని స్పష్టం చేశారు. మేయర్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించాలని, పాత విధానంలో ఒక్క డిప్యూటీ మేయర్ పదవికే పరిమితం కావాలని నిర్ణయం తీసుకుంది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు ఉండదని, ప్రస్తుతం అమల్లో ఉన్న రిజర్వేషన్లే కొనసాగుతాయని స్పష్టం చేసింది. బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు కేబినెట్‌కు వివరించారు. ప్రస్తుతం ఉన్న 13 జెడ్పీలను జిల్లాల పునర్విభజనకు అనుగుణంగా 28 జిల్లా పరిషత్‌లుగా ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. మొత్తం 57 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం: ఉద్యోగాల కల్పన, పరిశ్రమలు, ఐటీ, ఇంధనం, పర్యాటక రంగాలకు సంబంధించిన కీలక ప్రతిపాదనలపై నిర్ణయాలు తీసుకున్నారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్‌పై కీలక నిర్ణయం తీసుకున్నారు. బీసీ విద్యార్థులకు ××ఐ-జీజుజు, చీజుజు కోచింగ్ సెంటర్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు బిల్లు, ఉన్నత విద్యలో ఫీజుల నిర్ణయానికి కొత్త కమిషన్ బిల్లుపై చర్చించింది. మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టొద్దు: మంత్రివర్గ అజెండా అంశాలపై చర్చ పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ పరిణామాలపై మంత్రులు, అధికారులతో చర్చించారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న నేపథ్యంలో ధరల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో వస్తున్న నెగిటివ్ కామెంట్లపై ధీటుగా స్పందించాలని సూచించారు. మద్యం బ్రాండ్లకు పిచ్చిపిచ్చి పేర్లు పెట్టకుండా కమిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అక్రమంగా కంటైనర్లలో ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## అద్భుతంగా మెగా డీఎస్సీ

-మొదటిపేజీ తరువాయి

చేపట్టాలంటేనే భయపడే పరిస్థితి ఉంది. నియామకాలు మొదలుపెట్టగానే కోర్టు కేసులు, ఫిర్యాదులు, గందరగోళంతో ప్రక్రియ మొత్తం స్తంభించిపోతుంది. అలాంటిది ఏపీలో ఇంత పెద్ద సంఖ్యలో నియామకాలు ఎలా సాఫీగా పూర్తి చేయగలిగారు?" అని మంత్రి లోకేశ్ ను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. ఈ విజయం సాధించినందుకు లోకేశ్ కు ఆయన అభినందనలు తెలిపారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, పక్కా ప్రణాళికతో, సాంకేతికతను వాడుకుని డీఎస్సీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని వివరించారు. ఈ ప్రక్రియపై ప్రతిపక్షాలు అనేక ఆరోపణలు చేసినా, కోర్టులలో కనీసం ఒక్క చిన్న అక్రమం జరిగిందని కూడా నిరూపించలేకపోయాయని తెలిపారు. విద్యాశాఖ తనకు అత్యంత ఇష్టమైనదని, త్వరలోనే మరో 3 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరగడం వల్లే ఈ ఏడాది 1.10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేటు నుంచి ప్రభుత్వ బడుల్లో చేరారని, ఇది తాము చేపట్టిన సంస్కరణల విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షించేందుకు 'లీప్' యాప్‌ను కూడా రూపొందించినట్లు వివరించారు.

**చంద్రబాబు ఒక విశ్వవిద్యాలయం**

ఏపీ పర్యటనలో భాగంగా ఇక్కడి పారిశ్రామిక విధానాలు, పాలనా సంస్కరణలను అధ్యయనం చేస్తున్నామని శిర్సా తెలిపారు. పెట్టుబడుల ఆకర్షణ, పారిశ్రామికాభివృద్ధి, పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) వంటి అంశాల్లో ఏపీ దేశానికే మార్గదర్శిగా నిలిచిందన్నారు. డేటాను ఇంత సమర్థవంతంగా వాడుకుని సుపరిపాలన అందిస్తున్న రాష్ట్రం ఏపీ మాత్రమేనని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దార్శనికుడని, అభివృద్ధికి ఆయనో విశ్వవిద్యాలయం లాంటి వారని ప్రశంసించారు. "మీ విశ్వవిద్యాలయంలో మాకు కూడా అడ్మిషన్ ఇవ్వండి" అని ఆయన చమత్కరించారు. అమరావతి నిర్మాణం అద్భుతంగా ఉందని, భవిష్యత్తులో ఇది ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్, స్మార్ట్ గవర్నెన్స్ వంటి అంశాల్లో ఢిల్లీ ప్రభుత్వానికి ఏపీ సహకారం అందించాలని శిర్సా కోరారు. ఇందుకు మంత్రి నారా లోకేశ్ సానుకూలంగా స్పందించి, పూర్తి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. అనంతరం ఢిల్లీ ప్రతినిధి బృందాన్ని మంత్రులు సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

## మోదీపై వ్యాఖ్యలకు గట్టిగా బదులివ్వాలి

-మొదటిపేజీ తరువాయి

చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజాస్వామ్య వ్యవస్థలను అవమానపరుస్తోందని నితిన్ నబిన్ విమర్శించారు. "పార్లమెంటులో ప్రతిపక్షాల తీరు, స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తనను యావత్ దేశం గమనించింది. బీజేపీ కార్యకర్తలు ఎల్లప్పుడూ క్రమశిక్షణతో ఉంటారు, అయితే ప్రధానమంత్రి పట్ల ఉపయోగించిన పరుష పదజాలాన్ని ఏమాత్రం ఉపేక్షించకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని 'పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు' అని ఎద్దేవా చేస్తూ, ఆయన కేవలం ప్రజల దృష్టిని మళ్లించే అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

## రెండో రోజు కూడా ప్రభుత్వం తోక ముడిచింది

విజయవాడ

ఏపీ శాసనమండలి సమావేశాల్లో భాగంగా రెండో రోజు కూడా ప్రభుత్వం తోకముడిచిందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై విచారణకు భయపడి ప్రభుత్వం మళ్లీ పారిపోయిందని ఆక్షేపించారు. ఈరోజు(మంగళవారం, ఆగస్టు 18వ తేదీన) శాసనమండలి సమావేశాలు వాయిదా పడ్డ అనంతరం మీడియా పాయింట్ వద్ద బొత్స మాట్లాడారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడే పెద్దలు చర్చ కోరితే పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. డీఎస్సీలో అక్రమాలకు ఆధారాలున్నా స్పందించడం లేదని బొత్స మండిపడ్డారు. అసలు మెరిట్ లిస్ట్ ఎందుకు పెట్టలేదని అడిడితే సమాధానం లేదన్నారు. 'ప్రజల సమస్యలే తమకు ముఖ్యమని కబుర్లు చెబుతున్నారు. రెండులరోజులు పొడిగించైనా చర్చిద్దామంటే మాట్లాడటం లేదు. డీఎస్సీలో అక్రమాల పై విచారణకు భయపడపతున్నారంటేనే అనుమానాలు బలపడుతున్నాయి. డీఎస్సీలో 3% కోటా ఇచ్చారు. జీవోలు మార్చి స్పోర్ట్స్ కోటాలో నియామకాలు జరిపారు. ఆ తర్వాత జీవోలు రద్దు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలకు ప్రాధాన్యం లేకుండా చేశారు. మా ప్రశ్నలు కరెక్ట కాదంటే చర్చకు రండి. చర్చ కోసం అడుగుతూనే ఉన్నాం. చర్చ పెట్టండి అర్ధరాత్రైనా మేం సభలోనే ఉంటాం. డీఎస్సీ పై చర్చ జరగాలి. మా ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. డీఎస్సీ అక్రమాల పై సీబీఐ విచారణ జరిపించాలి. లోకేష్ తన పదవికి రాజీనామా చేయాలి. వ్యవసాయ మంత్రి లేకుండానే వ్యవసాయం పై సభలో చర్చిస్తారట. మా డిమాండ్ సమంజసమో కాదో ప్రజలే చెప్పాలి. చంద్రబాబు ,వెన్నుపోటు పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినా కరువు తాండవిస్తుంది. చంద్రబాబు కరువు కవల పిలల్లు. వ్యవసాయమే దండగ అన్న పార్టీ వెన్నుపోటు పార్టీ. ఆ పార్టీ నేతలకు వ్యవసాయమంటేనే నచ్చదు. ఏపీలో పోలీస్ వ్యవస్థ లేనే లేదు...శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. వంద రోజుల్లో గంజాయి నిర్మూలిస్తామన్నారు. ఇద్దరు ఎస్ఐ లు గంజాయితో దొరకడం సిగ్గుచేటు. గంజాయి తగ్గడం కంటే ఇంకా పెరిగిపోయింది. మొక్కుబడిగా సభ పెట్టడం కరెక్ట్ కాదు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ పై సీబీఐ విచారణ జరిపించండి' అని డిమాండ్ చేశారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# బహుజన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

## పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి




స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18

హుజూర్నగర్ పట్టణంలోని వెంకట్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జై గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బహుజన విప్లవ వీరుడు, గోల్కొండ కోటను అధిరోహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలను నాయకులు స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ అణగారిన వర్గాలకు అండగా నిలిచిన వ్యక్తి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ కోటను కేంద్రంగా చేసుకుని ఆయన సాగించిన పోరాటాలను, ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరసింహ వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ సొసైటీ ప్రెసిడెంట్, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, 26వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ లలితా శ్రీనివాస్ గౌడ్, కేశగాని వీరయ్య గౌడ్, తండు రమేష్ గౌడ్, వీరమల్లు రామకృష్ణ గౌడ్, బాలబోయిన నరసింహారావు గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.పట్టణంలోని పలు వార్డుల్లోనూ జై గౌడ సంఘం నాయకులు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయురాలు అనిత, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా, జై గౌడ సంఘం నాయకులు విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదు

## లోక్ ఆధాలత్ జడ్జి. జీ. పద్మ శ్రీ

బుచ్చి రెడ్డి పాలెంస్వర్ణ సాగరం ఆగష్టు 18

యువత చెడు వ్యసనాలకు బానిస కాకూడదు అని, డ్రగ్స్ కీ యువత అలవాటు పడవద్దు అని లోక్ ఆధాలత్ జడ్జ్ జీ పద్మ శ్రీ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని శ్రీ కృష్ణ చైతన్య కళాశాల మరియు ఖురా= కళాశాల లలో అవగాహనా సదస్సులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ ప్రొఫైల్స్ తో పరిచయం



పెంచుకొని డబ్బులు డిమాండ్ చేయడం జరుగుతుధన్నారు. మానవ అక్రమ రవాణా లో లాభాల కోసం యువత ను మోసం లేదా భయపెట్టి కొనుగోలు చేయడం లాంటి ఆధునిక బానిసత్వం లాంటి తీవ్రమైన నేరం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో బాల బాలికలను అక్రమంగా తరలించి వారిని మానసికంగా వేదించడం కూడా నేరమన్నారు. సైబర్ క్రైమ్, బాల్య వివాహాలు, భ్రూణ హత్య లు, ర్యాగింగ్ లపై అవగాహనా కల్పించారు. ఆన్లైన్ లో వచ్చే నకిలీ లింక్ లపై ఎవ్వరు కూడా క్లిక్ చేసి మోసపోవద్దు అని తెలియజేసారు. న్యాయ పరంగా ఎవ్వరికైనా సహాయం కావాలన్నా న్యాయ సేవాదికార సంస్థ నీ సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో లోక్ ఆధాలత్ సభ్యులు మూరంరెడ్డి సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ లు చిరంజీవి, దిలీప్ కిషోర్ కుమార్ పారాలీగల్ వాలంటీర్ సురేంద్ర వేణుగోపాల్, రమణయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ బి పథకాలతో అధిక ఆదాయం సాధించాలి

## కెవికె శిక్షణలో అధికారుల పిలుపు



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18

నేషనల్ హార్టికల్చర్ బోర్డ్ (ఎన్ హెచ్ బి) పథకాలను రైతులు ఉపయోగించుకుని ఉద్యాన రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అధిక ఆదాయం పొందాలని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డి.నరేష్ తెలిపారు. ఐసిఎఆర్–కెవికె గడ్డిపల్లి ఆధ్వర్యంలో,ఎన్ హెచ్ బి హైదరాబాద్, కేంద్ర వ్యవసాయ రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సహకారంతో ఎన్ హెచ్ బి పథకాలు, బ్యాంకు అనుసంధానిత బ్యాక్–ఎండెడ్ సబ్సిడీపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాబార్డ్ డెవలప్‌మెంట్ మేనేజర్ (డిడిఎం)డి.రవీంద్ర నాయక్ మాట్లాడుతూ,బ్యాంకుల సహకారంతో ఉద్యాన ఆధారిత ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుని అందుబాటులో ఉన్న ఆర్థిక అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.సూర్యాపేట జిల్లా వ్యవసాయాధికారి జి.శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యమిస్తూ మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా అధిక విలువ కలిగిన ఉద్యాన పంటలు సాగు చేయాలని పేర్కొన్నారు.ఎన్ హెచ్ బి డిప్యూటీ డైరెక్టర్ ఎస్. జోషి భీమా పథకాల సబ్సిడీలు,అర్హతలు,ప్రాజెక్టు నివేదికలు, బ్యాంకు రుణాల ప్రక్రియపై అవగాహన కల్పించారు. టెక్నికల్ హార్టికల్చర్ ఆఫీసర్ ఎం. మహేష్,కెవికె ఉద్యాన శాస్త్రవేత్త సిహెచ్. నరేష్ మాట్లాడుతూ నర్సరీలు,పండ్ల తోటలు,కూరగాయలు, పూల సాగు, గ్రీన్‌హౌస్‌లు,కోత అనంతర నిర్వహణ రంగాల్లోని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం రైతుల సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ. కిరణ్, పి.అక్షిత్ సాయి,ఎన్.సుగంధి, కార్యాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18




హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు జరిగాయి. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పండ్ల హుస్సేన్ గౌడ్,పట్టణ గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ గౌడ్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లా డుతూ, మొఘల్ సామ్రాజ్యానికి, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి సర్దార్ సర్వాయి పాపన్న అని పేర్కొన్నారు.కుల మతాలకు అతీతంగా ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పండ్ల హుస్సేన్ గౌడ్, యువజన సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ గౌడ్ మాట్లాడుతూ బహుజనుల హక్కు లు,సమసమాజ స్థాపన కోసం పోరాడిన పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.గౌడ కులస్తులు ఐక్యతతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాం క్షించా రు.ఇతర గౌడ సంఘ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు,బత్తిని ధర్మయ్య,పాలకూరి బాబు,వట్టికూటి జంగమయ్య, కేశగాని నాగేశ్వరరావు మాట్లాడుతూ పాపన్న జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వల్లపుదాసు కృష్ణ,బెల్లంకొండ లలిత శ్రీనివాస్,చెన్నగాని సైదులు,తండు సాయి రాం,దొంతగాని రాజా రమేష్,పులి గోవిం ద్,రంగస్థల కళాకారులు బత్తిని ధర్మయ్య, నారగోని శంకర్, కేశగాని నాగేశ్వరావు, గండు అర్జున్,గండు సతీష్,తండు వీరయ్య, ఎలక వెంకటే శ్వర్లు,బెల్లంకొండ ఉపేందర్,నర్సింగ్ సైదులు, పాలకూరి లాలు,అయిల బ్రహ్మం,మేకపోతుల శ్రీనివాస్,ముంజల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో వంద శాతం ఫలితాలే లక్ష్యం

పెళ్ళకూరు స్వర్ణసాగరం ఆగస్టు18

మిషన్ మార్చ్--2027 ద్వారా 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారి కేవియన్ కుమార్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం చెంబేడు, శిరసనంబేడు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి లోని సి, డి గ్రేడ్ విద్యార్థుల ప్రత్యేక శిక్షణ, అభ్యాసన స్థాయిని పరిశీలించారు. ఆయా విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వారి విద్యా సామర్థ్యాలను మెరుగుపరిచి, మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం పర్యవేక్షించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న రాగిజావ, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం శిరసనంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రగతి, ఉపాధ్యాయుల బోధనా విధానం, 10వ తరగతి ఫలితాల సాధనకు చేపడుతున్న విధానాన్ని పరిశీలించారు. మిషన్ మార్చ్--2027 లక్ష్యంగా ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో, ముఖ్యంగా సి,డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని దత్తత తీసుకుని నిరంతరం పర్యవేక్షిస్తూ 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా సమష్టి కృషి చేయాలని సూచించారు. పరీక్షల ఫలితాల ఆధారంగా విద్యార్థుల లోని అభ్యసన లోపాలను గుర్తించి, అవసరమైన ప్రత్యేక బోధన అందించాలని తెలిపారు.



# శ్రీకాళహస్తి--తడ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు దుర్మరణం

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ




మండల పరిధిలోని శ్రీకాళహస్తి--తడ ప్రధాన రహదారి పై 10వ మైలు వద్ద మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి..టెంపో ట్రావెలర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.శ్రీ సిటీలోని ఎల్‌జీ కంపెనీ ఉద్యోగులను తీసుకువెళ్లేందుకు జేజే ట్రావెల్స్‌కు చెందిన టెంపో ట్రావెలర్ (ఏపీ 39 టీడబ్ల్యూ 2333) శ్రీకాళహస్తి నుంచి బయలుదేరింది. వాహనం 10వ మైలు సమీపానికి చేరుకోగానే, టెంపో ట్రావెలర్ ఎదురుగా వస్తున్న టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ (ఏపీ 03 జెడ్ 0038)ను బలంగా ఢీకొన్నాడు.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న గోపాల్ (60), తండ్రి: కృష్ణారెడ్డి, గ్రామం బూడిదమడుగు, సూళ్లూరుపేట మండలం) సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న డి. గురవారెడ్డి (45), తండ్రి: లేట్ డి. సుబ్బయ్య, గ్రామం: సుబ్బయ్యగుంట, రేణిగుంట మండలం)ని చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు విడిచినట్లు వైద్యులు ధ్రువీకరించారు.అంత్యక్రియలకు వెళ్తుండగా విషాదంబాధితులు ఇద్దరూ మంగళవారం ఉదయం బూడిదమడుగు నుంచి బయలుదేరి రేణిగుంట మండలం సుబ్బయ్యగుంట గ్రామంలో జరిగే ఒక అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని బంధువులు రోదిస్తూ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పిల్లలను బడికి పంపండి

## పిల్లల తల్లిదండ్రులకు అవగాహన



స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండల కేంద్రంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రమం తప్పకుండా ప్రతి రోజూ బడికి పిల్లలను పంపాలని పాఠశాలకు వస్తూ బడి నిలిచిన విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఉపాధ్యాయులు.మంగళవారం మండలంలోని పాఠశాల పరిధిలో గల గాంధీకాలనికి చెందిన పిల్లల కోసం మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్ మరియు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాదెండ్ల మురళి, ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, దాసు, సి.ఆర్.పి. ఈశ్వరమ్మ లు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చేలా తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించారు.

# అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఉత్తమ అవార్డు



స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18

హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి ఉత్తమ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పురస్కారం అందుకున్నారు. వృత్తిపరమైన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ అవార్డును సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎస్పీ నరసింహ పాల్గొన్నారు. కోటిరెడ్డికి అవార్డు రావడంపై తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు సాముల రాంరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారపరాజు శ్రీనివాసరావు, కార్యదర్శి రమణారెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# హుజూర్‌నగర్‌లో 23న గంగమ్మ--పెద్దమ్మ జాతర

స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18



శ్రావణమాసాన్ని పురస్కరించుకుని హుజూర్‌నగర్ పట్టణంలో ఈనెల 23న ఆదివారం గంగమ్మ--పెద్దమ్మ జాతర నిర్వహించనున్నారు. శ్రావణమాసంలో వర్షాలు సమృద్ధిగా కురిసి, చెరువులు, కుంటలు నిండాలని, పంటలు బాగా పండి ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏటా ఈ జాతరను నిర్వహిస్తారు.జాతర ఏర్పాట్లపై గంగమ్మ ఆలయంలో యాదవ పెద్దలు సమావేశమై చర్చించారు. సంప్రదాయబద్ధంగా జాతరను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని నిర్ణయించారు.

ఉదయం 10 గంటలకు గంపల ఊరేగింపు...ఈనెల 23న జరిగే జాతర సందర్భంగా మహిళలు ఉదయం 10 గంటల లోపు పూజించిన గంపలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవాలని సూచించారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించాలని తెలిపారు.యాదవ బంధుమిత్రులు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని కోరారు.

swarna sagaram_Swarna sagaram.qxd 8/18/2026 10:28 PM Page 2



# బంగారుపాళ్యం తహసీల్దార్ కార్యాలయంలో ర్యాంపు ఏర్పాటు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగస్టు 18

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షబీర్ బాష ఆధ్వర్యంలో దివ్యాంగుల, వయోవృద్ధుల సౌకర్యార్థం ర్యాంపు ఏర్పాటు చేయడం పట్ల మంగళవారం చిత్తూరు జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు వాసాల శివకుమార్ మరియు ఏపీ దివ్యాంగ సంఘాల జేఏసీ నేతలు చంద్రశేఖర్, సుమతి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. బంగారుపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ర్యాంపును సందర్శించి వారు మాట్లాడుతూ కార్యాలయంలోనికి వెళ్లడానికి మెట్లు ఎక్కలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు వీడియో రూపంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని కోరుతూ వివిధ సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ విషయంపై గౌరవ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఐఏఎస్ స్పందించి,జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల వద్ద దివ్యంగుల కోసం ర్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించిన మేరకు తహసీల్దార్ షబ్బీర్ నాణ్యతలో రాజీ పడకుండా సుమారు 35,000/- రూపాయల ఖర్చుతో అవరోధరహిత ర్యాంపు నిర్మాణాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ షబ్బీర్ బాష ను జిల్లా వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# పదో పీఠాధిపతికి సత్కారం..

- క్రిస్టియన్ మైనార్టీ అభివృద్ధికి కృషి- ఎమ్మెల్యే రామచంద్రనాయక్



స్వర్ణసాగరం ఆగష్టు 18డోర్నకల్:

ఇటీవల పదో పీఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించిన ఆధ్యాత్మిక గురువు బిషప్ సేనం రాజ్ ను ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రైస్తవ మైనార్టీల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, చర్చిల మరమ్మతులు సమాధుల స్థలాల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.నూతన బిషప్ సేనం రాజ్ మాట్లాడుతూ.. అధ్యక్ష మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్ బాబు, వైస్ చైర్ పర్సన్ మాదా లావణ్య శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు

# ఆత్మహత్య నుండి రక్షించిన రేణిగుంట పోలీసులు

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 19



రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 1:15 గంటల సమయంలో 112 అత్యవసర కాల్‌కు సమాచారం అందింది. శివకృష్ణ అనే వ్యక్తి 112కు ఫోన్ చేసి, తన బంధువు సీ హెచ్ రామకృష్ణ తాను ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు ఫోన్ ద్వారా తెలిపినట్లు సమాచారం ఇచ్చాడు. వెంటనే రేణిగుంట పోలీసులు స్పందించి, రామకృష్ణ మొబైల్ ఫోన్ లొకేషన్‌ను గుర్తించి, అతను ప్రస్తుతం రేణిగుంటలో ఉన్నట్లు నిర్ధారించారు. సమాచారం మేరకు రేణిగుంట పోలీసులు తక్షణమే స్పందించి, రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ వద్ద సీ హెచ్ రామకృష్ణను గుర్తించి, సురక్షితంగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం రామకృష్ణకు పోలీసులు ధైర్యం చెప్పి, ఆత్మహత్య ఆలోచనలకు దూరంగా ఉండేలా కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే జరిగిన విషయాన్ని అతని కుటుంబ సభ్యులు మరియు బంధువులకు సమాచారం అందించి, అతని భద్రతకు అవసరమైన సూచనలు చేశారు. సకాలంలో 112 కాల్‌కు స్పందించి, మొబైల్ లొకేషన్ ఆధారంగా వ్యక్తిని గుర్తించి అతని ప్రాణాలను కాపాడిన రేణిగుంట పోలీసుల చర్యను అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 112కు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# ట్రాఫిక్ డైవర్షన్తో గంగమ్మ జాతర కు తొలగిన ఆటంకం

ప్రజల సహకారం కోరిన రేణిగుంట పోలీసులు

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 18



రేణిగుంట పట్టణంలో గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు, ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకని 18-08-2026 మరియు 19-08-2026 తేదీలలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లో మళ్లించడం జరుగుతుంది. తిరుపతి నుండి రేణిగుంట వైపు వచ్చే వాహనాలు:

హెవీ వెహికల్స్, బస్సులు మరియు ట్రావెల్స్ వాహనాలను నారాయణాద్రి హాస్పిటల్ తర్వాత వార్త క్రాస్ వద్ద నుండి డైవర్ట్ చేసి, గాజులమన్యం మీదుగా ఓల్డ్ చెక్‌పోస్ట్ -- రమణ విలాస్ సర్కిల్ వైపు మళ్లించడం జరుగుతుంది. శ్రీకాళహస్తి నుండి తిరుపతి వైపు వెళ్లే వాహనాలు - వాహనాలను ఓల్డ్ చెక్‌పోస్ట్ -- ఖాదర్ భాషా సర్కిల్ -- రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ -- ఖాదర్ భాషా సర్కిల్ -- ఓల్డ్ చెక్‌పోస్ట్ -- రమణ విలాస్ సర్కిల్ -- గాజులమన్యం మీదుగా తిరుపతి వైపు మళ్లించడం జరుగుతుంది. ప్రజలు, ప్రయాణికులు మరియు వాహనదారులు ఈ ట్రాఫిక్ డైవర్షన్ మార్గాలను గమనించి, పోలీస్ సిబ్బందికి సహకరించాలని రేణిగుంట పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే మీడియా మిత్రులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు మరియు వాట్సాప్/సోషల్ మీడియా గ్రూపుల నిర్వాహకులు ఈ ట్రాఫిక్ డైవర్షన్ సమాచారాన్ని తమ తమ గ్రూపులలో విస్తృతంగా తెలియజేసి, ఈ రెండు రోజుల్లో ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించగలరని రేణిగుంట పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శక్తి యాప్ డౌన్‌లోడ్లపై ప్రత్యేక దృష్టి

## మహిళల భద్రతకు శక్తి యాప్ కీలకం -- జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్





చిత్తూరు.స్వర్ణసాగరం. ఆగస్టు 18

మహిళల భద్రతకు మరింత భరోసా కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయాన్ని త్వరగా పొందేందుకు ఉపయోగపడే శక్తి యాప్‌ను చిత్తూరు జిల్లాలోని ప్రతి మహిళ డౌన్‌లోడ్ చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని మహిళలకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి, ఐపీఎస్ మాట్లాడుతూ మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శక్తి యాప్‌ను ప్రవేశపెట్టింది. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం త్వరగా పొందేందుకు ఈ యాప్ ఉపయోగపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్‌ను ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్ లో డౌన్‌లోడ్ చేసుకుని, దాని వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారుచిత్తూరు జిల్లాలో శక్తి యాప్ డౌన్‌లోడ్లను పెం చే దిశగా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. పోలీసు అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో మహిళలు, విద్యార్థినులకు శక్తి యాప్ గురించి వివరించి, ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌లో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా తెలియజేస్తున్నారు.మహిళలు ఎక్కడైనా ఇబ్బందికర పరిస్థితు లను ఎదుర్కొన్నప్పుడు, అత్యవసర సమయంలో పోలీసుల సహాయం కోరేందుకు శక్తి యాప్ ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు.మహిళలు తమ భద్రత విషయంలో ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సమస్య ఎదురైన వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు .జిల్లాలోని పాఠశాలలు,కళాశాలలు, మహిళా కళాశాలలు, వసతి గృహాలు, కార్యాలయాలు, ప్రజలు అధికంగా సంచ రించే ప్రాంతాల్లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శక్తి యాప్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, అత్యవసర సమయంలో ఎలా విని యోగించాలి అనే అంశాల ను మహిళలకు, విద్యార్థినులకు వివరిస్తూ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తున్నా రు.అలాగే, మహిళా పోలీసులు, శక్తి బృందాలు క్షేత్రస్థాయిలో మహిళలు మరియు విద్యార్థినులతో మాట్లాడి శక్తి యాప్ ఉపయోగాలను వివరిస్తూ, ప్రతి మహిళ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నారు.ప్రతి మహిళతో పాటు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిచయస్తులైన మహిళలకు కూడా శక్తి యాప్ గురించి తెలియజేసి, వారితో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించేలా ప్రోత్సహించాలని సాంకేతికతను సద్వినియోగం చేసుకుని మహిళలకు మరింత భద్రత, భరోసా కల్పించడమే చిత్తూరు జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం. ప్రతి మహిళ శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అవసరమైన సమయంలో దాని సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ తెలిపారు

# భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్

స్వర్ణసాగరం డోర్నకల్ ఆగష్టు 18

ఒక మొక్క నాటితే... భావితరాలకు ఒక మంచి భవిష్యత్తును అందించినట్లేనని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు.యూస్ లో నివసిస్తున్నభారతీయులు, డోర్నకల్లోని గొల్లబజార్ నివాసి ఎల్లవుల యాకేష్వర్ రావు తండ్రి ఎల్లవుల మల్లయ్య జ్ఞాపకార్థంగా ఆయన మిత్రుడు ప్రముఖ సినియర్ జర్నలిస్ట్ ఠాకూర్ రాజేందర్ సింగ్, హింది టీచర్ అనిత,ఎల్లబోయిన వెంకమ్మ, అంగన్వాడి టీచర్ కోడి వరలక్ష్మితో కలిసి మొక్కలు



నాటే కార్యక్రమం చేపట్టారు. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవనం భావితరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటినిసంరక్షించడానికి సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రిలియ దేశ జాతీ మొక్క పోడు కార్పస్ ను రాజమండ్రి సమీపంలోని కడియం నుండి తీసుకొచ్చి నాటించిన పట్టణ లాయర్ తేజావత్ రమేష్ సంధ్య, జర్నలిస్ట్ ఠాకూర్రాజేందర్ అనితలకు అభినందనాలు తెలిపారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ కొండేటీ రాజకుమారి,వైస్ చైర్ పర్సన్ మాధ లవాణ్య శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, పట్టణాధ్యక్షులు కాలా సుమేర్ జైన్, ప్రధానో పాధ్యాయులు బండి నర్సింహా రావు, శంకర్, రాం నాయక్,విద్యాసాగర్,శంకరయ్య,రాంబాబు, సీతరాములు, బిచ్యా, కమల,అమీన బీ,వసంత రాణి,మంజు లత,శేషు కుమారి, వరలక్ష్మి,దమయంతి,మాలతి, ప్రశాంతి,దివ్య తదితరు లు పాల్గొన్నారు.

# కాకాణి వ్యాఖ్యలు హాస్యాస్పదం

## టీడీపీ అధ్యక్షుడు పచ్చిపాల రామిరెడ్డి





మనుబోలు, స్వర్ణ సాగరం :

స్థానిక సంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో రోడ్లు దెబ్బతిన్నాయని, దుర్వాసన వస్తోందని, టీడీపీ నాయకులు దోచుకుంటున్నారంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన విమర్శలు విడ్డూరంగా ఉన్నాయని తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పచ్చిపాల రామిరెడ్డి మండిపడ్డారు. మంగళవారం మనుబోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జొన్న పంట ఆరబెట్టుకునేందుకు సంగమేశ్వర ఆలయ ప్రాంగణం వాడుకుని, అన్నదానానికి రూ. 30 వేలు ఇస్తామని కొందరు తమ వద్దకు వచ్చారని... ఆ సమయంలో తాను అధికారులతో మాట్లాడి వారికి అనుమతులు ఇప్పించానని ఆయన తెలిపారు. అక్కడ ఏదో పెద్ద తప్పు జరిగిపోయినట్లుగా తమపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులే కావాలని రెచ్చగొట్టి ఈ విమర్శలు చేయించారని ఆయన ఎద్దేవా చేశారు.సంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో ఎలాంటి దోపిడీ జరగడం లేదని, ఆలయాన్ని అపవిత్రం చేసింది వైఎస్సార్‌సీపీ నాయకులేనని గుర్తుచేశారు. తమ కుటుంబం రాజకీయాల్లోకి వచ్చి ఆస్తులు పోగొట్టుకున్న వాళ్లమే తప్ప సంపాదించుకున్న వాళ్లు కాదన్నారు. వయసులో చిన్నవాడైన తన దగ్గరికి ప్రజలు సమస్యలతో వస్తున్నారని, వాటి పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. కేవలం ఓర్వలేక, అక్కసుతోనే వైఎస్సార్‌సీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులపై నిరాధార విమర్శలు మానివేయాలని ఆయన హితవు పలికారు.ఈ సమావేశంలో దండు చంద్రశేఖర్ రెడ్డి, సర్వేపల్లి యువత అధ్యక్షుడు శివుడు, రాజా గౌడ్, శేఖర్ నాయుడు, సాని వెంకటరమణయ్య, టీడీపీ రైతు నాయకుడు రాయపాటి కిరణ్, మారంరెడ్డి రమణారెడ్డి, బొమ్మిరెడ్డి కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అభివృద్ధి శూన్యం ! విమర్శలకు దిగిన కాంగ్రెస్

నీట్ పేపరు లీకులు,రామ మందిరం కుంభకోణాలు దేశంలో అడుగు అడుగున అవినీతి ! ఎన్డీఏ పాలన

ఏపీసిసి స్పోర్ట్స్ సెల్ చైర్మన్ జివివిఎస్ కమలాకర రావు 2029 లో భారత ప్రధాని రాహుల్ గాంధీ.





స్వర్ణ సాగరం,సూళ్లూరుపేట ఆగస్టు 19 :

భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం పేపర్ లీకులు,రామ మందిరం కుంభకోణాలు అణగారిన వర్గాలను అణచవేతే తప్ప 13 సంవత్సరాలలో భారత దేశంలో అభివృద్ధి శూన్యమని మండి పడిన కాంగ్రెస్ నేతలు.వివరాలోకి వెళితే తిరుపతి జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు బాలగురువం బాబు అధ్యాప్రాయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డి.కిరణ్ కుమార్ సారధ్యంలో ఈ కార్యక్రమం చోటుచేసుకుంది.సూళ్లూరుపేట ఆర్‌డబి వసతి గృహంలో పార్టీ నేతలు,కార్యకర్తలను సమన్వయం చేసుకొని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోని అంబేద్కర్ మరియు వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించి సమావేశం ప్రారంభించారు.స్పోర్ట్స్ సెల్ రాష్ట్ర పర్యటనలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ డి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏపీసిసి చైర్మన్ జీవివిఎస్ కమలాకర్ రావు మాట్లాడుతూ భారతదేశంలోగాని ఆంధ్రరాష్ట్రంలో గాని అభివృద్ధి జరిగిందా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వంలో ఇరు పార్టీల నాయకులు దోచుకో దాచుకో అనే వినాదంతో పనిచేస్తున్నారని మండిపడ్డారు.ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద తిరగబడ్డ విద్యార్థి లోకం ఆంధ్ర రాష్ట్రంలో కూడా తిరగబడతారని తెలిపారు.విద్యార్థి లోకానికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర విద్యాశాఖ మంత్రిని రాజీనామా చేపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్

## మోతుకురి సోమశేఖర్ నాయుడు



**ఐరాల, స్వర్ణ సాగరం ఆగస్టు 19:**

ఐరాల,ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించే నిర్ణయం తీసుకుంది.ఇందులో గ్రామీణ స్థానిక సంస్థలు పంచాయతీరాజ్ 34%, పట్టణ స్థానిక సంస్థలు 33.3% నుంచి 33.5% వరకు ఇది 2024 ఎన్నికల హామీ నెరవేర్పు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 34% నుంచి 24%కి తగ్గించడంతో బీసీలు సుమారు 16,800 పదవులు కోల్పోయారూ ఆ తప్పిదాన్ని సరిదిద్దుతూ ఈ నిర్ణయం తీసుకోవడం తో పాటు కేబినెట్ ఆమోదం కూడా పొందింది.ఇది స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ మాత్రమే. చట్టసభల్లో 33% లేదా నామినేటెడ్ పోస్టుల్లో 34% వంటి ఇతర హామీలు వేరుగా ఉన్నాయి.దీని ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్ అమలులోకి వస్తుంది.ప్రధానం గాసీట్లుపెరు గుతాయిగ్రామీణ స్థానిక సంస్థల్లో (సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదలైన వి) బీసీలకు 34% సీట్లు.పట్టణ స్థానిక సంస్థల్లో (మున్సిపల్ వార్డులు, మేయర్/చైర్పర్సన్) 33.3% 33.5% సీట్లు.దీనివల్ల గతంలో తగ్గిన రిజర్వేషన్ కారణంగా కోల్పోయిన సుమారు 16,800 పదవులు తిరిగి బీసీలకు దక్కే అవకాశం ఉంటుంది.రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందిబీసీలకు గ్రాస్‌రూట్ స్థాయిలో (గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు) మరింత రాజకీయ శక్తి, నిర్ణయాల్లో భాగస్వామ్యం లభిస్తుంది.త్వరగా అమలుప్రత్యేక బిల్లు అవసరం లేకుండా జీవో ద్వారా అమలు కాబట్టి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం చేయడం సులభం అవుతుంది.గత అన్యాయం సరిదిద్దడంవైఎస్సార్‌సీపీ హయాం లో 34% నుంచి 24%కి తగ్గించిన రిజర్వేషన్‌ను తిరిగి పునరుద్ధరించడం ద్వారా బీసీలకు న్యాయం చేసినట్లు అవుతుంది అని పూతలపట్టు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి సోమశేఖర్ నాయుడుహర్షం వ్యక్తం చేస్తూ అలాగే ఈ బిల్లు ను ప్రవేశ పెట్టీ ఆమోదం పొందేలా చేయడం ద్వారా బీసీ ల పక్షపాతి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మరోసారి అందరికీ రుజువు అయిందని తెలియజేశారు.

# శ్రీకాళహస్తి మండల పరిధిలోని వేడం సచివాలయం పరిధిలో ఉన్న వేడం ఎస్టీ కాలనీ రోడ్డు అధ్వానంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

సుమారు 20 అడుగుల వెడల్పు ఉన్న ఈ రోడ్డుకు ఆనుకుని ఉన్న మామిడి తోట కొమ్మలను నరికి రోడ్డుపై పడేయడంతో ప్రస్తుతం రహదారి వెడల్పు సగానికి తగ్గి దాదాపు 10 అడుగులకే పరిమితమైంది. దీంతో వాహనాల రాకపోకలకు, ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయాన్ని ఇప్పటికే సచివాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, "క్లియర్ చేస్తాం" అని హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై చెత్త, కొమ్మలు పేరుకుపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పనితీరుపై ప్రజల ప్రశ్నలు...**ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పటికీ, స్థానికంగా నెలకొన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంపై ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారు.





"బడా బాబులకు ఒక న్యాయం.. చోటా బాబులకు ఒక న్యాయం" అన్నట్టుగా అధికారుల వ్యవహారశైలి ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు.ఉన్నతాధికారులు ఈ సమస్యపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు? సంబంధిత సిబ్బందికి ఎలాంటి ఆదేశాలు ఇచ్చారు? సమస్య పరిష్కారానికి గడువు ఎందుకు విధించలేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

**ప్రభుత్వ లక్ష్యాలకు విరుద్ధంగా నిర్లక్ష్యం...**పల్లెలు పరిశుభ్రంగా ఉండాలని, గ్రామాలు పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వం చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలకు క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం అడ్డంకిగా మారకూడదని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణ, రహదారుల పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ అవసరమని వారు సూచిస్తున్నారు.వేడం ఎస్టీ కాలనీ రోడ్డుపై పేరుకుపోయిన చెత్త, మామిడి కొమ్మలను వెంటనే తొలగించి రహదారిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే సమస్యను నిర్లక్ష్యం చేసిన సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులు సమీక్షించి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తిరుపతిలో కార్మికుల సమస్యలపై సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహా ధర్నా








**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**

తిరుపతి, కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ కమిటీ పిలుపుమేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ప్రదర్శన, అనంతరం ధర్నా నిర్వహించారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా ప్రదర్శన, ధర్నాలో సీపీఐ జిల్లా నాయకత్వం, ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం, మరియు వేలాది మంది కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఉదయం నుంచే తిరుపతి నగరంలోని వివిధ ప్రాంతాల నుండి కార్మికులు ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వైపు బయలుదేరారు. వారి చేతుల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావించే ప్లకార్డులు, నినాదాలతో కూడిన బ్యానర్లు దర్శనమిచ్చాయి. "కార్మికుల హక్కులు పరిరక్షించండి!", "కనీస వేతనాలు అమలు చేయండి!", "అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించండి!" వంటి నినాదాలతో తిరుపతి వీధులు మార్మోగాయి. ఈ ప్రదర్శన కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్న తర్వాత, అది ఒక మహా ధర్నాగా మారింది.ధర్నాలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నీరుగార్చి, కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "కనీస వేతనాలు అమలు కావడం లేదు. ఉద్యోగ భద్రత కరువైంది. అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని ఆయన హెచ్చరించారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. "పెరుగుతున్న ధరలతో సామాన్య కార్మికుడు బ్రతకడమే కష్టంగా మారింది. కనీస వేతనాలు పెంచాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోకపోతే, మా పోరాటం మరింత ఉధృతం అవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.ఈ ధర్నాలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. భవన నిర్మాణ కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు, ప్రైవేటు రంగ కార్మికులు ఇలా అనేక మంది తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు కనీస వేతనాలు లేవని, పని భద్రత లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.చివరగా, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ మహా ధర్నా తిరుపతిలో కార్మికుల ఐక్యతను, వారి పోరాట స్ఫూర్తిని మరోసారి చాటి చెప్పింది. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతామని సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పునరుద్ఘాటించారు.

# గరిడేపల్లి మండల జానపద కళాకారుల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని పగిడిమర్రి రంగనాథ్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హుజూర్ నగర్ జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి జగన్మోహన్ రెడ్డిల పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలో గౌరవ సలహాదారుగా వెంకటరమణ,గౌరవ అధ్యక్షుడిగా బాదే నర్సయ్య,మండల అధ్యక్షుడిగా అమరవరపు సతీష్,ప్రధాన కార్యదర్శిగా గంగుల సైదులు, ఉపాధ్యక్షురాలిగా గోధుమల ఈశ్వరమ్మ, ప్రచార కార్యదర్శిగా చామకూరి వీరస్వామి, మహిళా కార్యదర్శిగా జలగం భువనేశ్వరి,సహాయ కార్యదర్శిగా తాళ్లూరి సైదాచారి, కోశాధికారిగా చామకూరి రామకృష్ణలతో పాటు సభ్యులుగా కుసుమ సాయికిరణ్ రెడ్డి,అమర వరపు సుధాకర్,పల్లె నిర్మలలు ఎన్నికయ్యారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆకారపు జయ,జిల్లా ప్రతినిధి ఏసిరెడ్డి కామేశ్వరమ్మ హాజరైన ఈ కార్యక్రమంలో జానపద కళలను పరిరక్షిస్తూ కళాకారుల సంక్షేమం,సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.

# మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్‌ను సన్మానించిన ఉద్యమకారుల ఫోరం

## ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్

**స్వర్ణసాగరం సూర్యాపేట జిల్లా ఆగస్టు / 18**





కోదాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్,తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ దశరథ్‌ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు.గత కొన్ని సంవత్సరాలుగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ దశరథ్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ ప్రశంసా పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో అభినందన సమావేశం నిర్వహించారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ..నాటి తెలంగాణ మలిదశ ఉద్యమంలో ధర్నాలు,రాస్తారోకోలు,నిరసన కార్యక్రమాల్లో డాక్టర్ దశరథ్ క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.ప్రస్తుతం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు చేపట్టి,నిరుపేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు.విధి నిర్వహణలో ఆయన కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకుడు కుక్కడపు బాబు,చిలుకూరు మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,మునగాల మండల అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల అధ్యక్షుడు సైదులు నాయక్, నాయకులు జనార్ధన్ రావు,గోపాల్,పగిడిపర్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గంగమ్మకు పొంగళ్ళ పర్వం - సీఐ ఎస్ జయచంద్ర

**రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 18**



శ్రీ గంగమ్మ తల్లి జాతర పోలీసుల పటిష్ట భద్రత, కట్టుదిట్టమైన నిఘా మధ్య ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. జాతరకు వేలాది మంది భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాలతో పాటు ప్రధాన రహదారులు, జాతర ప్రాంగణం, రద్దీ ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు, పార్కింగ్ తదితర చర్యలు చేపట్టారు. ఆకతాయిలు, దొంగతనాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ జయచంద్ర కోరారు.

# దివ్య దర్శనం పథకాన్ని వెంటనే పునఃప్రారంభించాలి:ఆరుముళ్ల మురళి



**మనుబోలు, స్వర్ణ సాగరం:**

ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓసీ వర్గాల భక్తుల కోసం గతంలో అమలులో ఉన్న 'దివ్య దర్శనం' పథకాన్ని తిరిగి పునఃప్రారంభించాలని కోరుతూ బీజేపీ నేత ఆరుముళ్ల మురళి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డు సభ్యులు జి. భానుప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా తిరుపతిలోని భానుప్రకాష్ రెడ్డి నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఈ విజ్ఞప్తి చేసినట్లు మురళి తెలిపారు.గతంలో అమల్లో ఉన్న ఈ దివ్య దర్శనం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 80 శాతం, బీసీ, ఓసీ వర్గాలకు చెందిన భక్తులకు 20 శాతం కోటా కేటాయించేవారు. ఈ పథకంలో భాగంగా మూడు రోజుల పాటు టీటీడీ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా భక్తులకు కాణిపాకం, తిరుమల, శ్రీశైలం తదితర మహా పుణ్యక్షేత్రాల ఉచిత దర్శనం కల్పించేవారని గుర్తుచేశారు. ఈ విశిష్టమైన పథకాన్ని మళ్లీ అమల్లోకి తీసుకురావాలని కోరినట్లు ఆయన వెల్లడించారు.

# కాట్రకాయలగుంటలో ఘనంగా వివాహ రిసెప్షన్

**స్వర్ణసాగరం ఏర్పేడు :-**



కాట్రకాయలగుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సురేష్ కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుక మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి శ్రీమతి బొజ్జల రిషితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సురేష్ నివాసానికి చేరుకున్న రిషితారెడ్డి నూతన వధూవరులను పట్టువస్త్రాలతో సత్కరించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ పరశురామేశ్వరస్వామి సేవలో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, ఎంపీ



**స్వర్ణసాగరం ఏర్పేడు :-**

శ్రీ పరశురామేశ్వరస్వామి దేవస్థానాన్ని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీ హరివంశ్, రాజ్యసభ సభ్యుడు శ్రీ విజయ్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు.స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు దేవస్థానం విశిష్టతను వివరించి, ఆలయ చరిత్రను తెలియజేసే పుస్తకాన్ని వారికి బహూకరించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు, పాలకమండలి సభ్యుడు రాజ్‌కుమార్, ఏర్పేడు తహసీల్దార్ రాజశేఖర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేల్--రాపూరు ఘాట్ మార్గంలో చిరుతల సంచారం..

## ప్రయాణికులు అప్రమత్తం గా ఉండాలి.. ఎఫ్ఆర్ఓ పి. ధీరజ్

**చిట్వేల్, స్వర్ణ సాగరం న్యూస్:**



చిట్వేల్ నుంచి రాపూరు వెళ్లే ప్రధాన ఘాట్ రోడ్డుపై తరచుగా చిరుతలు సంచరిస్తున్నందున ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని చిట్వేల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి పి. ధీరజ్ సూచించారు.సుమారు 1000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న శ్రీ పెనుశిల అభయారణ్యంలో నల్లమల--శేషాచల కొండల కలయికతో అటవీ ప్రాంతం విస్తరించి ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఒక పెద్ద పులితో పాటు సుమారు 20 వరకు చిరుతలు సంచరిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం సాయంత్రం 6:30 గంటల సమయంలో ప్రధాన రహదారి, గోడలపై చిరుతలు కనిపించినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతున్న వార్తలు, వీడియోలు వాస్తవమేనని ఎఫ్ఆర్ఓ ధీరజ్ తెలిపారు.ఘాట్ రోడ్డులో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు, పశువుల కాపరులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత వరకు ఈ మార్గంలో ఒంటరిగా ప్రయాణించవద్దని, అత్యవసర పరిస్థితి తప్ప రాత్రి వేళల్లో ప్రయాణానికి దూరంగా ఉండటం మంచిదన్నారు.ఘాట్ రోడ్డుకు సమీపంలోని గ్రామాల ప్రజలు, మేకలు, గొర్రెలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుతలు కనిపించినా వాటికి ఎలాంటి హాని చేయవద్దని, ఏదైనా ఇబ్బంది లేదా అత్యవసర పరిస్థితి తలెత్తితే వెంటనే అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎఫ్ఆర్ఓ పి. ధీరజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

swarna sagaram_Swarna sagaram.qxd 8/18/2026 10:28 PM Page 4



# కొన్నలి, కనపర్తి పంచాయతీలలో టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమం,



స్వర్ణసాగరం- తొట్టంబేడు,

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సూచనలతో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షుడు రావిళ్ల మునిరాజా నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం కొన్నలి, కనపర్తి పంచాయతీల్లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు.టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలి చలపతి నాయుడు, గాలి మురళి నాయుడు, క్లస్టర్ రమేష్‌బాబు, కో–క్లస్టర్ వెంకటాచలం, డి. రామనాయుడు, జగనాధం నాయుడు, వాసు నాయుడు, భీమల భాస్కర్, మహిళా నాయకులు మాధవి, గజలక్ష్మి, బత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.యూనిట్ ఇన్‌చార్జ్‌లు లెక్కల మురళి నాయుడు, జి. శంకర్ నాయుడు, భాస్కర్ నాయుడు, కో–యూనిట్ నాయకుడు భార్గవ్, బూత్ ఇన్‌చార్జ్‌లు రామచంద్ర నాయుడు, సుశేఖర్ నాయుడు, చలపతి రాయల్, సి. శంకర్ నాయుడు, రాజేంద్ర, రామమూర్తి, చెంచయ్య, అశోక్ నాయుడు, ప్రభాకర్‌తో పాటు గ్రామ నాయకులు భాస్కర్ నాయుడు, పి. చిన్నయ్య, ఎన్. వెంకటేష్, రత్నయ్య, కె. శ్రీనివాసులు, టి. వెంకట్రావు, కనపత్తి చంద్ర, చీకటి వేణు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు కూడా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు.

# గోమాతన భూమాతను రక్షించుకుందాం



## - ఏఎంసీ డైరెక్టర్ బోలా శీను పిలుపు

మనుబోలు, స్వర్ణసాగరం:

మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడు కోవడంతో పాటు ప్రకృతిని, మూగజీవాలను రక్షించుకోవడం మనందరి ప్రథమ బాధ్యత అని సర్వేపల్లి ఏఎంసీ డైరెక్టర్ బోలా శీను పిలుపుని చ్చారు. పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారుతు న్న ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని ప్రజలందరూ పూర్తిగా మానేయాలని ఆయన కోరారు. ఈ మేరకు ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్లాస్టిక్ కవర్ల వాడకం వల్ల ప్రకృతికి, సమాజానికి వాటిల్లుతున్న నష్టాలను తీవ్రంగా ప్రస్తావించారు.ప్లాస్టిక్ విచ్ఛిన్నం కాకుండా భూమిలోనే ఉండిపోయి, భూమాతను కాలుష్య కోరల్లోకి నెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్లపై పడేస్తున్న ప్లాస్టిక్ కవర్లను ఆవుల వంటి మూగజీవాలు ఆహారంతో పాటు తింటున్నాయని, దీనివల్ల వాటి జీర్ణవ్యవస్థ దెబ్బతిని ప్రాణాలు కోల్పోతున్నాయని హెచ్చరించారు.ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి చివరికి మానవ ఆరోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.గోమాత, భూమాతలే మనకు అసలైన జీవనాధారమని, వాటిని కాపాడుకోవడం మన భవిష్యత్తుకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ చిన్న ప్రయత్నం చేస్తే గొప్ప భవిష్యత్తును మన రాబోయే తరాలకు అందించవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని, కలిసికట్టుగా అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు.

జై గోమాత! జై జై భూమాత! అంటూ నినాదం చేశారు.

# గడ్డి మందు తాగి యువతి ఆత్మహత్య

స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ

మండలంలోని తహనగర్ గ్రామంలో పంచాయతీలో పావని వయసు(22) సంవత్సరాలు గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై హరిప్రసాద్ మంగళవారం తెలిపారు. వివరాలు మహానగర్ గ్రామంలోని సత్తయ్య మనవరాలు పావని శ్రీ సిటీ పరిశ్రమలో కార్మికురాలుగా పనిచేస్తూ జీవిస్తున్నది.జీవితంపై విరక్తి చెంది కొన్ని కారణాలతో సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. గడ్డి మందు తాగిన అనంతరం తల్లి వెంకటరమణ అమ్మకు ఫోన్ చేసి సమాచారం అందించగా చుట్టుపక్కల బంధువులు 108 అంబులెన్స్ ద్వారా శ్రీకాళహస్తి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి కి పంపించారు. ఇక్కడ పరిస్థితులు విషయమించగా మెరుగైన వైద్యం కోసం తమిళనాడులోని వేలూరు సీఎంసి ఆసుపత్రికి తరలించారు. మంగళవారం మృతి చెందినట్లు వైద్యుల నిర్ధారించడంతో స్థానిక స్టేషన్లో యువతి తాత ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై కేసు నమోదు చేయడం జరిగింది.

# ఎస్సీ బాలికల వసతి గృహం ఘటన: న్యాయం కోసం పిడిఎస్యు పోరాటం

స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్



18-08-2026: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో చోటుచేసుకున్న అత్యంత దారుణమైన ఘటన సమాజంలో తీవ్ర కలకలం రేపింది. ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒక విద్యార్థిని గర్భవతి కావడం, తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై పెట్టుకున్న నమ్మకాన్ని, ఆశలను అడియాశలు చేసింది. ఈ ఘటనపై విద్యార్థి ప్రజాస్వామ్య సంఘం (పిడిఎస్యు) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది.ఈరోజు శ్రీకాళహస్తిలోని పిడిఎస్యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిడిఎస్యు తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్. జాకీర్ మరియు జిల్లా కార్యదర్శి హెచ్. లోకేష్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఆశతో, వార్డెన్‌పై నమ్మకంతో వసతి గృహాల్లో చేర్పిస్తుంటే, అక్కడి సిబ్బంది తమ బాధ్యతలను నిర్వర్తించడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ చదివే వయస్సులో ఉన్న విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత వసతి గృహాల నిర్వాహకులపై ఉందని, కానీ ప్రస్తుత పరిస్థితులు విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయని వారు స్పష్టం చేశారు.ఇటువంటి ఘటనలు విద్యార్థుల జీవితాలను ఛిద్రం చేస్తాయని, దీనికి కారణమైన వార్డెన్, వాచ్‌మన్ మరియు ఏ ఎస్ డబ్ల్యూ,లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు పలు డిమాండ్లను ప్రభుత్వానికి, సంబంధిత అధికారులకు తెలియజేశారు:

వార్డెన్, వాచ్‌మన్ మరియు ఏ ఎస్ డబ్ల్యూ,ల సస్పెన్షన్: వసతి గృహంలోని వార్డెన్, వాచ్‌మన్ మరియు ఏ ఎస్ డబ్ల్యూ,లను తక్షణమే సస్పెండ్ చేయాలి.లి ఫోక్స్ కేసు నమోదు: గర్భానికి బాధ్యుడైన వారిపై ఫోక్స్ కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలి.

క్రిమినల్ కేసులు: బాధ్యులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

సమగ్ర విచారణ: వసతి గృహాల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టి, లోపాలను సరిదిద్దాలి.

విద్యార్థుల భద్రతకు చర్యలు: విద్యార్థుల భద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలి.ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చకపోతే, ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని పిడిఎస్యు నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎస్యు డివిజన్ నాయకుడు ముజీబ్ మరియు ఐఎఫ్‌టీయూ నాయకుడు మూర్తి కూడా పాల్గొన్నారు. విద్యార్థుల భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా డిమాండ్ చేస్తున్నారు.

# రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం: విజయపథంలో బీజేపీ





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం వైజాగ్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పీవీఎన్ మాధవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం, పార్టీ భవిష్యత్ కార్యాచరణకు, రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి ఒక దిశానిర్దేశం చేసింది. ఈ సమావేశానికి జాతీయ స్థాయి నాయకులైన నితిన్ నబిన్ (జాతీయ పార్టీ అధ్యక్షులు), బి ఎల్ సంతోష్ (జాతీయ సంఘటన మంత్రి), శివా ప్రకాష్ (జాతీయ సహా సంఘటన మంత్రి) హాజరై, తమ విలువైన సూచనలు, సలహాలు అందించారు.

**అగ్ర నాయకత్వం, కార్యకర్తల సమన్వయం:** కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు మండల అధ్యక్షులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇది పార్టీలోని అగ్ర నాయకత్వం నుండి క్షేత్ర స్థాయి కార్యకర్తల వరకు ఉన్న సమన్వయాన్ని, ఐక్యతను స్పష్టం చేసింది. జాతీయ, రాష్ట్ర నేతలు తమ ప్రసంగాలలో, కేంద్ర ప్రభుత్వంలో అంతర్భాగంగా "డబుల్ ఇంజన్ సర్కార్" అనే వాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో విజయవంతమైనదని అభిప్రాయపడ్డారు. ఈ వాదన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం ద్వారానే అభివృద్ధి సాధ్యమని నొక్కి చెప్పింది.

**క్షేత్ర స్థాయి బలోపేతం, సంక్షేమ పథకాల విస్తరణ:** భారతీయ జనతా పార్టీని ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. పార్టీ బలోపేతం కోసం మండల అధ్యక్షులకు ప్రత్యేక దిశానిర్దేశం చేశారు. ఇది పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడానికి, వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించడానికి దోహదపడుతుంది.

**ఆధ్యాత్మికత, సన్మానాలు:** సమావేశానికి ముందు, నాయకులు సింహాచలం లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని, వేద పండితులచే వేద ఆశీర్వాదం పొందారు. ఇది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పార్టీ ఇచ్చే గౌరవాన్ని ప్రతిబింబిస్తుంది. సమావేశంలో, శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ శ్రీకాళహస్తి కలంకారి పట్టు వస్త్రం మరియు తామరమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం, స్థానిక సంస్కృతిని, కళలను ప్రోత్సహించాలనే పార్టీ ఆకాంక్షను తెలియజేస్తుంది.

**శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి ప్రముఖుల భాగస్వామ్యం:** ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుంచి అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ తో పాటు, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధానకార్యదర్శి బీడీ బాలాజీ, సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు చంద్రప్ప, కార్యవర్గ సభ్యురాలు కండ్రిగ ఉమా, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, ఆర్. హరీష్ రెడ్డి, భాగితి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ విస్తృత భాగస్వామ్యం, పార్టీకి అన్ని స్థాయిలలో ఉన్న మద్దతును, నిబద్ధతను తెలియజేస్తుంది.మొత్తంగా, ఈ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం భారతీయ జనతా పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో ఒక నూతన ఉత్తేజాన్ని, దిశను అందించింది. క్షేత్ర స్థాయి బలోపేతం, సంక్షేమ పథకాల విస్తరణ, ప్రజలకు చేరువ కావడం వంటి లక్ష్యాలతో పార్టీ ముందుకు సాగడానికి ఈ సమావేశం ఒక బలమైన పునాది వేసింది.

## కామిరెడ్డి "దూకుడు"

# రావులపాడులో మళ్లీ మొదలైన గుడ్ మార్నింగ్...

పెళ్లకూరు స్వర్ణ సాగరం ఆగస్టు18.





వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని "దూకుడు" పెంచారు. సత్యనారాయణ రెడ్డి చేపట్టిన గుడ్ మార్నింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుండడంతో ఓర్వలేని తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని పోలీసులు ద్వారా అడ్డుకొని నిలిపివేశారు. అయితే సత్యనారాయణ రెడ్డి ప్రజల కష్టాలను తెలుసుకోవడమే పరమావధిగా మళ్లీ గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. స్వర్ణముఖి నది నుండి కూటమి నాయకులు సాగిస్తున్న ఇసుక దోపిడీని అడ్డుకున్నందుకు టిడిపి నాయకుల ప్రోత్బలంతో పోలీసులు 16అక్రమ కేసులు పెట్టి 97 రోజులు పాటు జైలులో నిర్బంధించారు. బెయిల్ నుంచి విడుదలైన సత్యనారాయణ రెడ్డి ప్రజల కష్టాలను తెలుసుకోవడం కోసం గుడ్ మార్నింగ్ వైయస్సార్ సిపి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అయితే కొందరు టిడిపి నాయకులు పోలీసుల అండతో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని నిలిపివేశారు. అయితే పెళ్లకూరు మండలం రావులపాడు పంచాయతీలో మంగళవారం నాడు "గుడ్ మార్నింగ్" కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి రావులపాడు గ్రామ వీధుల్లో పర్యటిస్తూ, నేరుగా ప్రజల ఇళ్ల వద్దకే వెళ్లి వారి కష్టసుఖాలను, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవులు ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే వైఎస్ఆర్సిపి ధ్యేయమని స్పష్టం చేశారు. మాజీ సీఎం జగనన్న పాలనలో జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమ ఫలాలను ఆయన ప్రజలకు గుర్తు చేశారు. ప్రజలకు ఏకష్టం వచ్చినా అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు నన్నెం ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం, నాయకులు మాతయ్య, నాగరాజు, దయాకర్, రమణారెడ్డి, గురవయ్య, అశోక్, శైలజ, హరిబాబు రెడ్డి, జితేంద్ర, బాలచంద్ర, రమేష్, చంద్రయ్య నాయుడు, ముని రాజా, కృష్ణయ్య, శ్రీనివాసులు, రాజారెడ్డి, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోపల్లిలో ఘనంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

## - రేపు నెల్లూరులో అగ్రి ఎక్స్పో - కిసాన్ మేళా





మనుబోలు,స్వర్ణ సాగరం:

మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో మంగళవారం రోజున 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడీఏ - పొదలకూరు) కె. శివనాయక్ ముఖ్య అతిథిగా హాజరై రైతులతో మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రిజిస్ట్రేషన్ ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ 2.0 విధానం ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, రాయితీలు సక్రమంగా అందాలంటే ఈ నమోదు ప్రక్రియ ఎంతో కీలకమని ఆయన వివరించారు.

**రేపు నెల్లూరులో 'అగ్రి ఎక్స్పో - కిసాన్ మేళా - 2026'...** ఈ సమావేశంలో భాగంగా రేపు అనగా బుధవారం (తేది: 19-08-2026) నెల్లూరు నగరంలోని ఏ.సి. సుబ్బారెడ్డి స్టేడియంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా 'అగ్రి ఎక్స్పో - కిసాన్ మేళా - 2026' నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు.కావున మండలంలోని రైతులందరూ ఈ ప్రదర్శనకు భారీ సంఖ్యలో తరలివెళ్లాలని వారు కోరారు. ఈ మేళాలో ప్రదర్శించనున్న అత్యాధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ టెక్నాలజీ, ఆధునిక విత్తనాలు, నాణ్యమైన ఎరువులు పురుగుమందుల ప్రదర్శనను తిలకించి, నూతన సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతులను సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) పి. వెంకట కృష్ణయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు ఫాజీయ తో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిత్తూరు నగరంలో ఎన్నో సంవత్సరాలుగా ఉన్న కమర్షియల్ సేల్స్ టాక్స్ హెడ్ ఆఫీస్ ను తిరుపతికి మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వైసిపి నాయకులు





చిత్తూరు.స్వర్ణసాగరం.ఆగష్టు 18

మంగళవారం ఉదయం కట్టమ ంచిలోని కమర్షియల్ టాక్స్ ఆఫీసు వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భ ంగా వైసీపీ నియోజకవర్గ సమన్వయ కర్త విజయానంద రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే అధికారులను కార్యాలయాలను తరలించడమేనా, కేశవులు నా స్నేహితుడు చిత్తూరు నుండి ఏ కార్యాలయాన్ని తరలించ కుండా చంద్రబాబుకు చెప్పి ఆపుతా ను అన్న ఎమ్మెల్యే గురజాల జగన్మో హన్ ఎక్కడ ఉన్నారు అని ఎద్దేవా చేశారు. ఇక్కడ ఉన్న కమర్షియల్ టాక్స్ ఆఫీసుని తిరుపతికి మార్చరాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామని వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే వైసిపి నాయకులతోపాటు వాము పక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# అర్ధమాలలో గో టూ విల్లేజ్

పెళ్లకూరు స్వర్ణ సాగరం ఆగస్టు 18.



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విద్య నైపుణ్యం ఉద్యోగం అభివృద్ధి అనే నినాదంతో రెండో విడత గోటు విలేజ్ కార్యక్రమాన్ని కి శ్రీకారం చుట్టారు.తిరుపతి జిల్లా ఇన్చార్జి అయినటువంటి వర్ల దేవదాసు మాదిగ ఆదేశానుసారం మంగళవారం పెళ్లకూరు మండలంలో ని అర్ధమాల, చెంబేడు గ్రామం లో పర్యటించి ఆ గ్రామాల్లో ఉన్నటువంటి యువకులకు ఆశయాలను తెలియజేస్తూ మన జాతి ఏ విధంగా అభివృద్ధి చెందాలని ఆవేదన చెందుతున్నాడు అని చెప్పి విద్య నైపుణ్యం ఉద్యోగం అభివృద్ధి ని ఎలా సాధించాలో అక్కడున్నటువంటి యువతకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ కుక్క మల్లి రవి మాదిగ, పెళ్లకూరు మండలం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ఉచ్చూరు రవీంద్రనాథ్ మాదిగ, సీనియర్ నాయకులు అయినటువంటి సగుటూరు నాగరాజు మాదిగ పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించిన నవజీవన్ ఆర్గనైజేషన్

దొరవారిసత్రం (స్వర్ణ-సాగరం)ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు దొరవారిసత్రంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, దిశా విభాగం సహకారంతో నవ జీవన్ ఆర్గనైజేషన్ సి.సి.-పి.యు. ప్రాజెక్టు ఆధ్వర్యం లో ఈ కార్యక్రమం జరిగింది.ఎం.జె.పి.బి.సి.డబ్ల్యూ. జూనియర్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ చర్యలపై విద్యార్థు లకు అవగాహన కల్పించారు.ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజీ హెచ్ఐవి ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించ దనే అంశాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకుం డా వారిని సమాజంలో గౌరవంగా కలుపుకుపోవాలని సూచించారు.ఏఆర్‌టీ మందులు, కండోమ్ వినియో గం, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, హెచ్ఐవి ఎయిడ్స్ చట్టం-2017పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. తిరుపతయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎం. సుజీవనరావు, సిబ్బంది, 90 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం కృష్ణాపురం ప్రాంతంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ, సమావేశం నిర్వహించారు.ఈ ర్యాలీలో సుమారు 100 మంది ప్రజలు పాల్గొనగా, 18 మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి ఫలితాలను తెలియజేశారు.హెచ్ఐవి ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, ఇతరులకు కూడా సరైన సమాచారాన్ని చేరవేయాలని నిర్వాహకులు కోరారు.




# అకాడమిక్ ఇన్స్పెక్టర్ పోస్టులు కొరకు దరఖాస్తులు - ఎంఈఓ విజయ్ కుమార్

## మండల పరిధిలోని ఎస్ జి టి,పోస్టులు నియామకం

## 35 పాఠశాలలో 49 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ




స్వర్ణసాగరం వాకాడు

ప్రభుత్వ అకాడమీక్ ఇన్స్పెక్టర్ పోస్టులకు నియమకాలు దరఖాస్తులు ప్రతిపదించినదని వాకాడు మండలం విద్యా శాఖ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. దీనికి సంబంధించి 16/08/2026 నుండి 21/08/2026 తేదీ లోగ మండల పరిధిలోని విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు దరఖాస్తులు చేసుకోవాలని వాటిలో 35 మండల పరిషత్ పాఠశాలలో 49 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హత కలిగిన అభ్యర్థులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు.

# ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి ఎంతో మేలు చేసే వాకింగ్.. ఎలా పనిచేస్తుందంటే..

ఫ్యాటీ లివర్ సమస్య ప్రస్తుతం చాలామందిలో కనిపిస్తోంది. అధిక బరువు, మధుమేహం, కొలెస్ట్రాల్ పెరగడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి జీవనశైలి కారణాలతో కాలేయంలో కొవ్వు పేరుకుపోతుంది. ఈ సమస్యను నియంత్రించడానికి ఆహారంలో మార్పులతో పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం కూడా ముఖ్యమే. అయితే ఖరీదైన వర్కౌట్స్ చేయాల్సిన అవసరం లేకుండా రోజువారీ వేగవంతమైన నడకతోనే కాలేయ ఆరోగ్యానికి ప్రయోజనం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా బ్రిస్క్ వాకింగ్ చేయడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునే సామర్థ్యం పెరుగుతుంది. నడిచేప్పుడు కండరాలు ఎక్కువ గ్లూకోజ్, శక్తిని ఉపయోగిస్తాయి. దీనివల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. అలాగే కాలేయంలో కొవ్వు నిల్వ అవడానికి కారణమయ్యే కొన్ని మెటబాలిక్ సమస్యలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది.



## నొప్పులు, వాపులు తగ్గేందుకు..

వేగంగా నడవడం వల్ల శరీరం ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో కాలక్రమేణా శరీరంలో నిల్వ ఉన్న కొవ్వును ఉపయోగించుకునే అవకాశం పెరుగుతుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడంలో, శరీరంలో వాపును తగ్గించడంలో కూడా క్రమం తప్పకుండా వ్యాయామం సహాయపడుతుంది. ఇవన్నీ ఫ్యాటీ లివర్‌కు సంబంధించిన ముఖ్యమైన కారకాలను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. కాలేయ ఆరోగ్యం కోసం వారానికి 150 నుంచి 300 నిమిషాల మోస్తరు తీవ్రత కలిగిన శారీరక శ్రమ చేయాలని సూచిస్తున్నారు. అంటే రోజుకు సుమారు 30 నుంచి 45 నిమిషాల పాటు ఎక్కువ రోజులు బ్రిస్క్ వాకింగ్ చేయవచ్చు. ప్రస్తుతం వ్యాయామం చేయని వారు మొదటి రోజే ఎక్కువసేపు నడవాల్సిన అవసరం లేదు. తక్కువ సమయంతో ప్రారంభించి, క్రమంగా నడక సమయం, వేగాన్ని పెంచుకోవచ్చు. రోజువారీ జీవితంలో చిన్నచిన్న మార్పులు కూడా శారీరక శ్రమను పెంచుతాయి. లిఫ్ట్‌కు బదులుగా మెట్లు ఉపయోగించడం, పని మధ్యలో కొద్దిసేపు నడవడం, భోజనం తర్వాత నడవడం వంటి అలవాట్లు మొత్తం శారీరక కదలికను పెంచుతాయి. అప్పుడప్పుడు మాత్రమే వ్యాయామం చేయడం కంటే ప్రతిరోజూ కదలికను ఒక అలవాటుగా మార్చుకోవడం ముఖ్యమని నిపుణుల సూచనలు చెబుతున్నాయి.

## నడకతోనే సమస్య తీరదు..

అయితే నడకతోనే ఫ్యాటీ లివర్ పూర్తిగా నయం అవుతుందని భావించకూడదు. నడక కాలేయంలో పేరుకున్న కొవ్వును తగ్గించడంలో, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ వంటి మెటబాలిక్ అంశాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కానీ ఫ్యాటీ లివర్ తీవ్రత, శరీర బరువు, ఆహారం, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, శారీరక శ్రమ, కాలేయ వ్యాధి దశ వంటి అనేక అంశాలపై ఫలితం ఆధారపడి ఉంటుంది. బరువు తగ్గడం కూడా కాలేయ ఆరోగ్యానికి అదనపు ప్రయోజనాన్ని అందిస్తుంది. శరీర బరువులో సుమారు 5 శాతం తగ్గడం కాలేయంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. 7 నుంచి 10 శాతం వరకు బరువు తగ్గితే కాలేయంలోని వాపు మెరుగుపడటానికి, ప్రారంభ దశలో ఉన్న కాలేయ నష్టాన్ని కొంతమందిలో తగ్గించడానికి అవకాశం ఉంటుంది. అయితే బరువు తగ్గడం వెంటనే కనిపించకపోయినా వ్యాయామం ఆపకూడదు. వ్యాయామం వల్ల బరువులో పెద్ద మార్పు లేకపోయినా కాలేయానికి ప్రయోజనం కలుగుతుంది.

## హారమూ ముఖ్యమే..


ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడానికి నడకతోపాటు సమతుల్యమైన ఆహారం కూడా అవసరం. కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, తక్కువ కొవ్వు కలిగిన ప్రోటీన్ ఆహారాలను తీసుకోవడం మంచిది. చక్కెర కలిగిన పానీయాలు, అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉండే పదార్థాలను పరిమితం చేయాలి. నడకకు తోడు వారానికి రెండు నుంచి మూడు సార్లు స్ట్రెంగ్త్ ట్రైనింగ్ లేదా రెసిస్టెన్స్ వ్యాయామాలు చేయడం కూడా ఉపయోగపడుతుంది. ఇవి కండరాలను బలోపేతం చేయడంతోపాటు శరీరం గ్లూకోజ్‌ను ఉపయోగించుకునే సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మంచి నిద్రతోపాటు మధుమేహం, రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలను నియంత్రించడం కూడా ఫ్యాటీ లివర్ నిర్వహణలో కీలకం. ఫ్యాటీ లివర్‌కు సంబంధించిన మరో ముఖ్యమైన విషయం.. ప్రారంభ దశలో చాలామందికి ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించవు. ఎలాంటి అసౌకర్యం లేకపోయినా కాలేయంలో కొవ్వు పేరుకుపోయి ఉంటుంది. సమస్యను నిర్లక్ష్యం చేస్తే కొంతమందిలో కాలేయంలో వాపు, ఆపై ఫైబ్రోసిస్ లేదా మచ్చలు ఏర్పడే అవకాశం ఉంటుంది. పరిస్థితి మరింత తీవ్రమైతే సిరోసిస్, కాలేయ వైఫల్యం వంటి సమస్యలు వస్తాయి. కాలేయ క్యాన్సర్ ప్రమాదం కూడా పెరుగుతుంది.


## వైద్య పర్యవేక్షణ అవసరం..

అందుకే ఫ్యాటీ లివర్ ఉన్నట్లు ఇప్పటికే నిర్ధారణ అయిన వారు క్రమం తప్పకుండా వైద్య పర్యవేక్షణలో ఉండటం మంచిది. అవసరాన్ని బట్టి రక్త పరీక్షలు, స్కానింగ్ లేదా ఇతర పరీక్షలను వైద్యులు సూచిస్తారు. మధుమేహం, అధిక బరువు లేదా కాలేయ పరీక్షల్లో అసాధారణ ఫలితాలు ఉన్నవారు కూడా కాలేయ ఆరోగ్యం గురించి వైద్యుడిని సంప్రదించడం మంచిది. ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడంలో రోజువారీ బ్రిస్క్ వాకింగ్ ఒక సులభమైన, అందుబాటులో ఉండే అలవాటు. రోజూ వేసే ప్రతి అడుగు కాలేయ ఆరోగ్యానికి ఉపయోగపడే జీవనశైలి మార్పులో భాగమే. నడకతోపాటు ఆరోగ్యకరమైన ఆహారం, బరువు నియంత్రణ, స్ట్రెంగ్త్ వ్యాయామాలు, మంచి నిద్ర, మధుమేహం, కొలెస్ట్రాల్ వంటి సమస్యల నియంత్రణను కలిపి కొనసాగిస్తే ఫ్యాటీ లివర్ ను

## సీఎం విజయ్ తనయుడి 'సిగ్మా' రిలీజ్ డేట్ ఫిక్స్.. గాంధీ జయంతిన రాబోతున్న సందీప్ కిషన్!

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా 2026 అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.





## రజినీకాంత్ 'జైలర్ 2' నుంచి అదిరిపోయే అప్‌డేట్..

### ఫస్ట్ సింగిల్ వచ్చేది అప్పుడే!

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీక్వెల్ చిత్రం 'జైలర్ 2' నుంచి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేశారు. ది ఫీస్ట్ ఈజ్ రెడీ అంటూ చిత్ర బృందం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ ఫస్ట్ సింగిల్ ఆగస్టు 21వ తేదీన విడుదల కానున్నట్లు చిత్రబృందం తెలిపింది. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. మొదటి భాగం మ్యూజిక్‌తో ఏ విధంగా థియేటర్లను షేక్ చేసిందో, ఇప్పుడు ఈ సీక్వెల్ సాంగ్ తో కూడా అదే రేంజ్ మ్యాజిక్ రిపీట్ చేయడానికి అనిరుధ్ సిద్ధమవుతున్నారు. మరోవైపు ఈ సినిమాను అక్టోబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రంలో రజినీకాంత్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ, నిర్మల్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




## ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాపై హాట్ టాపిక్..

### ట్రెండింగ్‌లో ఆ రెండు టైటిల్స్!

టాలీవుడ్ మోస్ట్ అంటెసిపేటెడ్ కాంబినేషన్లలో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రాబోయే సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికర వార్త తెగ చక్కర్లు కొడుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఎన్టీఆర్ ఆర్ట్స్' తాజాగా రెండు సూపర్ టైటిల్స్‌ను అధికారికంగా రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. తారక్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా బయటకు వచ్చిన ఈ టైటిల్స్ మరింత హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'దేవసేనాపతి' మరియు 'గాడ్ ఆఫ్ వార్' అనే రెండు టైటిల్స్‌ను ట్రేడ్ వర్గాల్లో రిజిస్టర్ చేయించినట్లు సమాచారం. ఈ రెండు టైటిల్స్ వింటుంటేనే ఇదొక పౌరాణిక టచ్ ఉన్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే ఊహాగానాలు ఫ్యాన్స్ మధ్య జోరుగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి త్వరలోనే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఎన్టీఆర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రాజెక్ట్‌కు ఏ టైటిల్ ఫిక్స్ చేస్తారనేది ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

## రవితేజ 'ఇరుముడి' సెన్సార్ పూర్తి.. రన్ టైమ్ ఎంతంటే?

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివి తో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించను న్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది




## తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన పళ్ల బురుసుపై బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసలు!




తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన 'పల్లెబురుసు' చిత్రం విడుదలై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో ఇటీవల కాలంలో వస్తున్న భారీ యాక్షన్ సినిమాలకు పూర్తి భిన్నంగా, అత్యంత సహజమైన కుటుంబ కథాంశంతో రూపొందిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రశంసలు కురిపించారు. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసల వర్షం కురిపించారు. లెటర్‌బాక్స్ వేదికగా ఈ చిత్రానికి ఏడుకి ఐదు స్టార్ల రేటింగ్ ఇస్తూ ఆయన ఒక అద్భుతమైన రివ్యూను పంచుకున్నారు. ప్రస్తుత చిత్ర పరిశ్రమలో రొటీన్ యాక్షన్ సినిమాల జోరు ఎక్కువగా ఉందని, వాటి మధ్య ఈ 'పల్లెబురుసు' ఒక సరికొత్త రిఫ్రెషింగ్ మార్పులా కనిపిస్తోందని అనురాగ్ కశ్యప్ కొనియాడారు. సినిమా చాలా సింపుల్‌గా, ఆకట్టుకునేలా సాగుతూ ప్రేక్షకులను నిత్యం నవ్విస్తుందని ఆయన తెలిపారు. 'కేరాఫ్ కంచరపాలెం', 'రావు బహదూర్' చిత్రాల దర్శకుడు వెంకటేష్ మహా ఎంట్రీని గుర్తుచేస్తూ, నూతన దర్శకుడు ఉదయ్ చౌహాన్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప సినిమాలు తీయగలడంటూ ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు. కేవలం లెటర్‌బాక్స్‌లోనే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ఈ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, ఇదొక అరుదైన డ్రామెడీ (డ్రామా ం కామెడీ) చిత్రమని అభివర్ణించారు. సాధారణ కుటుంబంలో తండ్రీకొడుకుల మధ్య జరిగే ఒక చిన్న వివాదం చుట్టూ ఈ కథ నడుస్తుంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో కొడుకు తనకు టూత్ బ్రష్ కొనివ్వలేదంటూ ఒక వృద్ధ తండ్రి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం కథాంశం. ఈ చిన్న ఫిర్యాదు కాస్తా క్రమంగా పెద్ద లీగల్ మరియు భావోద్వేగ యుద్ధంగా మారి, వారి మధ్య సంవత్సరాలుగా దాగి ఉన్న ఏకాంతం, మనస్పర్థలను ఎలా బయటపెట్టిందనేదే ఈ చిత్ర కథాసారాంశం. ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తండ్రీకొడుకులుగా ప్రధాన పాత్రల్లో నటించి అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించారు. ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మాణం వహించగా, నాగార్జున ఈ ప్రాజెక్ట్‌ను సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్మశానవాటికలో ఏడుస్తున్న ఒక వృద్ధుడిని చూసి తనకు వచ్చిన ఆలోచన నుంచే ఈ కథను రూపొందించినట్లు దర్శకుడు ఉదయ్ చౌహాన్ గతంలో వెల్లడించారు.

Edited Printed Published & Owned by Embeti Kameswari. And Printed at VSR Publishers and Printers, #1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh.
Published at VSR Publications, 1-176, Vakadu Village and Post, Vakadu Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR Embeti Kameswari, PRGI. NO. APTEL/26/A2367